


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

బుధవారం 20 ఆగష్టు 2025




## కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి

**- సరళాసాగర్ రామన్ పాడ్ ప్రాజెక్టులను సందర్శించిన ఇంచార్జీ కలెక్టర్ విజయిందిరా బోయి, జాయింట్ కలెక్టర్ ఖీమ్యా నాయక్**

**మదనాపురం మేజర్ న్యూస్:** వనపర్తి జిల్లాలో విస్తారంగా వర్షాలు కురిసి ప్రాజెక్టులు, చెరువులు, కాలువలు పొంగి పొర్లుతున్నందున ఎలాంటి ప్రాణ నష్టం జరుగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని వనపర్తి జిల్లా ఇంచార్జి కలెక్టర్ విజయిం దిర బోయి అధికారులను ఆదేశించారు. మంగళవా రం కలెక్టర్ సరళాసాగర్, రామన్ పాడ్ ప్రాజెక్టుల ను సందర్శించి సైఫాన్ గేటు ద్వారా, క్రస్ట్ గేటు ద్వారా ప్రవహిస్తున్న వరద ఉధృతిని పరిశీలించారు. సరళాసాగర్ ప్రాజెక్టుకు వరద ఎక్కడి నుండి వస్తుంది, ప్రాజెక్టు నుండి వెళుతున్న నీరు ఎక్కడికి చేరుకుంటుంది, ప్రమాదకర కాజ్ వేలు, కాలువలు ఎక్కడెక్కడ పొంగిపోర్లుతున్నాయి ప్రజలు వాటిని దాటకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటున్నారు అనే వివరాలను అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్ ఖీమ్యానాయక్‌ను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు కాలువలు దాటకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, అవసరమైన చోట పోలీస్ సిబ్బందిని పెట్టాలని ఆదేశించారు. వరుసగా ఎడతెరపి లేని వర్షాల కారణంగా మట్టి మిద్దెలు, ప్రహరీలు, శిథిలావస్తలో ఉన్న ఇళ్లు కూలిపోయే ప్రమాదం ఉంటుందని, అలాంటి వాటిని గుర్తించి కుటుంబాలను ఖాళీ చేయించి సురక్షిత ప్రాంతాలకు తరలించాలని








మిగతా 2లో


## వైద్యులు అందుబాటులో ఉండి రోగులకు వైద్యం అందించాలి

**- జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్**

**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** రోగులకు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. మంగళవారం నారాయణపేట ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి స్కానింగ్ సెంటర్ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ అన్ని విభాగాలను పరిశీలించి వైద్యులతో వివరాలు తెలుసుకున్నారు. ఆసుపత్రిలో సమస్యలు ఉంటే తనకు తెలపాలని కలెక్టర్ వైద్యులను కోరారు సదరం క్యాంప్‌కు వచ్చిన వారితో మాట్లాడిసదరం క్యాంప్ సిబ్బంది రాకపోవడం పై అసహనం వ్యక్తం చేశారు. వర్షం కారణంగా ఆలస్యం అయిందని కలెక్టర్ దృష్టికి వైద్యులు తీసుకొచ్చారు. అలాగే ఆసుపత్రి లో సిబ్బంది వివరాలు, వైద్యుల వివరాలు తెలుసుకున్నారు. ప్రతిరోజు ఓపి ఎంత మంది వస్తున్నారు అడిగి తెలుసుకున్నారు. వైద్య సిబ్బంది రోగులకు అందుబాటులో ఉండి సేవలందించాలని విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని కలెక్టర్ హెచ్చరించారు సిటి స్కాన్, ఎస్కే ర్ గదులను సందర్శించారు. ఈ సందర్భంగా తనిఖి సమయం లో డ్యూటీ డాక్టర్ జి ఆదిత్య, వైస్ ప్రిన్సిపాల్ కిరణ్ ప్రకాష్, డాక్టర్ రాఘవేందర్ ఆర్ఎం ఓ,ఆసుపత్రి సిబ్బంది, వైద్యులు ఉన్నారు.



## ఆలయాలలో ఆభరణాలు దొంగిలించిన నిందితుని పట్టుకున్న సీసీ కుంట పోలీసులు

**- నిందితుడి వద్ద రూ. 3.96,200 నగదు 2 మోటార్ సైకిల్ స్వాధీనం**
**- జిల్లా ఎస్పీ డి జానకి ముందర హాజరు పరిచిన పోలీసులు**

**చిన్నచింతకుంట మేజర్‌న్యూ స్:** పలుదేవాలయాలను ఎంపిక చేసుకొని వరుసగా దొంగతనాలకు పాల్పడుతున్న నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు అతని నుంచి నగదు బైకులు స్వాధీనం చేసుకోవడం జరిగిందని మహబూబ్నగర్ జిల్లా ఎస్పీ జానకి వెల్లడించారు మంగళవారము భూత్పూర్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు ఈనెల 1న చిన్నచింతకుంట గ్రామంలో ఉన్న గంగాభవాని దేవాలయము తాళము పగలగొట్టి విలువైన ఆభరణాలు దొంగలు ఎత్తుకెళ్లిన విషయము పై వచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరిగిందని ఎస్పీ తెలిపారు మంగళవారము ఉదయం అమ్మాపూర్ గ్రామం వద్దపోలీసులు వాహనాలు తనిఖీ చేస్తూ ఉండగా సిసిఫుటేజ్‌లో అనుమానాస్పదంగా కనిపించిన వనపర్తి జిల్లా శ్రీరంగాపూర్ మండల కేంద్రంకు చెందిన ఆటో డ్రైవర్ కరుణాకర్ అనే వ్యక్తిని అదుపులో తీసుకొని విచారించడం జరిగిందని ఆమె తెలిపారు చిన్న చింతకుంట గ్రామంలో జరిగిన దొంగతనం తో పాటు మండలంలోని మద్దూరు గ్రామంలో పెద్దమందడి మండలం మునిగిళ్ళ వెల్టూర్ గ్రామాలలో రెండు దేవాలయాలు మానవపాడు మండలం అమరవాయి గ్రామంలో ఒక దేవాలయం ఇటిక్యాల మండలం సాతర్ల షాబాద్ గ్రామాలలోని దేవాలయాలు పెబ్బేరు మండలం వైశాఖపూర్ కొత్తకోట మండలం చర్లపల్లి మదనపూర్ మండలం గ్రామాల దేవాలయాల తోపాటు వనపర్తి పట్టణంలోనీ ఓ దేవాలయంలో జరిగిన దొంగతనంలోను నిందితుడు నేరాన్ని ఒప్పుకున్నట్లుగా ఎస్పి తెలిపారు మతపరమైన స్థలాలను లక్ష్యంగా చేసుకొని నిందితుడు ఆలయాల తాళాలను పగలగొట్టి వెండి పంచలో హాలు తదితర తయారుచేసిన ఆభరణాలు విగ్రహాలను దొంగిలించి వాటిని విక్రయించడము ద్వారా డబ్బులు మార్చుకున్నారని ఎస్పీ తెలిపారు నిందితుడు నుంచి రూ.3 లక్షల. 96, వేల 200 రూపాయలు నగదు తోపాటు 2 మోటార్ సైకిళ్లు ఇతర ఆధారాలను స్వాధీనపరుచుకొని నిందితుని అరెస్టు చేసి రిమాండ్కు పంపించడం జరిగిందని ఎస్పీ తెలిపారు ప్రజలు తప్పనిసరిగా దేవాలయాల్లో సిసి కెమెరాలను ఏర్పాటు చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఎస్పి విజ్ఞప్తి చేశారు వర్షం దొంగతనాలకు పాల్పడుతున్న నిందితుడిని పట్టుకోవడానికి కృషిచేసిన చిన్నచింతకుంట ఎస్సై రామ్ లాల్ నాయక్ కానిస్టేబుల్ నిరంజన్ రెడ్డి బాల్ రెడ్డి రవి లను ఎస్పీ ఈ సందర్భంగా వారిని అభినందించారు ఈ కార్యక్రమంలో డిఎస్పి వెంకటేశ్వర్లు సిఐ రామకృష్ణ చిన్నచింతకుంట ఎస్సై రామ్ లాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు



## నివేదిక వెంటనే సమర్పించాలని ఇంజనీరింగ్ శాఖ అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ బి యం సంతోష్

**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** వసతి గృహంలో అనుకూల వాతావరణాన్ని కల్పించి, విద్యార్థుల అభివృద్ధి కోసం అన్ని అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అన్నారు. ఎర్రవల్లి మండలం ధర్మవరం గ్రామంలో ప్రభుత్వ వెనుకబడిన తరగతుల బాలుర వసతి గృహాన్ని, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా వసతి గృహం, వంటశాల, స్టోర్ రూమ్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులకు నాణ్యమైన విద్య పౌష్టికాహారంతో పాటు సురక్షిత నివాసం కల్పించడమే ప్రభుత్వా ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ స్పష్టం చేశారు. విద్యార్థులు నివసిస్తున్న గదుల పైకప్పు పెచ్చులు కొడుతున్న పరిస్థితిని గమనించి, విద్యార్థులకు ప్రమాదం జరగకుండా గదుల మరమ్మతులు పూర్తయ్యే వరకు విద్యార్థులను తాత్కాలికంగా పాఠశాలలోనే వసతిని కల్పించాలని వార్డెన్, పాఠశాల ప్రధానోపాధ్యాయుల కు ఆదేశించారు. పాఠశాల భవన నిర్మాణాన్ని సాంకేతిక పరంగా పరిశీలించి, భవనంకు అవసరమైన మరమ్మతులపై అంచనా నివేదిక వెంటనే సమర్పించాలని ఇంజినీరింగ్ శాఖ అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని పనులను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. విద్యార్థులకు అందించే ఆహార నాణ్యతపై కూడా ఆయన ప్రత్యేక దృష్టి సారించారు. వార్డెన్ ప్రతిరోజూ హాస్టల్‌కి హాజరు కావాలని, విద్యార్థుల అవసరాలు, సమస్యలు,వసతి గృహంలో ఉన్న పరిస్థితులను ప్రత్యక్షంగా పర్యవేక్షించాల్సిందిగా ఆదేశించారు. మెనూను కచ్చితంగా పాటిస్తూ, పోషకాహారంతో కూడిన మంచి భోజనాన్ని విద్యార్థులకు అందించాలని, వర్షాలు కురుస్తున్నందున స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలని సూచించారు. విద్యాభివృద్ధి కోసం ఉపాధ్యాయులు విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపి, అన్ని రంగాలలో వారిని మరింత అభివృద్ధి చెందేలా మార్గనిర్దేశనం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బి.సి సంక్షేమ అధికారి నిశిత, పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మి రెడ్డి, వార్డెన్ జయరాములు, తదితరులు పాల్గొన్నారు.





సూర్య
www.suryaa.com
బుధవారం
20 ఆగష్టు 2025

## కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి

(మొదటిపేజీ తరువాయి)

ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల గ్రామాలు, నది పరివాహక ప్రాంతాల ప్రజలు జాగ్రత్తగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్. ఖీమ్య నాయక్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాద య్య, ఆర్డీఓ సుబ్రమణ్యం, డీఎస్పీ వెంకటేశ్వర రావు, ఇరిగేషన్ ఎస్.ఈ. చంద్రశే ఖర్, ఈ.ఈ.జగన్మోహన్, తహశీల్దార్లు జె.కే. మోహన్, శివకుమార్ పాల్గొన్నారు.

## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే.



**అచ్చంపేట మేజర్‌న్యూస్:** అచ్చంపేట నియోజకవర్గంలో ఇరిగేషన్ ప్రాజెక్టు లకు సంబంధించిన వాటిపై అచ్చంపేట మండలం మన్నెవారిపల్లి వద్ద హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం కొరకు టీపీసీసీ ఉపాధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మంగళవారం హైదరాబాదులో ఇరిగేషన్ శాఖ మంత్రికి ఉత్తం కుమార్‌రెడ్డిని కలసి వినతిపత్రం అందజేశారు. అచ్చంపేట నియోజకవర్గం లో భారీ వర్షాలకు ముంపున గురవుతున్న కాలువలు కల్వర్టులు, హై లెవెల్ బ్రిడ్జి ఏర్పాటు అవశ్యకతను మంత్రిదృష్టికి తీసుకెళ్లారు. వెంటనే సానుకూలంగా స్పందించిన, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సంబంధిత శాఖ అధికారుల సమక్షంలో హై లెవెల్ బ్రిడ్జి మొదలైన వాటిపైన ప్రణాళికలు సిద్ధం చేసి అందజేయాలని సంబంధిత శాఖ అధికారులకు ఆదేశించారు.

## ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం విజయవంతం



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్:** ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా మంగళవారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ఫోటో భవన్ లో వైద్య శిబిరం, రక్తదాన శిబిరం, ఉచిత మందుల పంపిణీ, సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రోత్సాహక బహుమతుల కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, ఎంపీ వెంకటేష్, ఉమ్మడి జిల్లా ఒలింపిక్స్ అధ్యక్షుడు, పీసీసీ ప్రధాన కార్యదర్శి మిథున్ రెడ్డి హాజరయ్యారు. సెల్ ఫోన్‌ద్వారా శుభాకాంక్షలు తెలుపిన వారిలో సంజీవ్ ముదిరాజ్, ఎం. సురేందర్ రెడ్డి, మైత్రి యాదయ్య ఉన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఫోటోగ్రఫీ సంఘం కార్యవర్గ సభ్యులు చంద్రశేఖర్, నాగరాజు, శేఖర్‌గౌడ్, మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు నలిగేషి లక్ష్మీనారాయణ, సయ్యద్ నుస్రత్, జిల్లా అధ్యక్షులు కుమ్మరి నరసింహ, పట్టణ గౌరవ అధ్యక్షులు నర్సప్ప, పట్టణ అధ్యక్షుడు అంజి యాదవ్, ప్రధాన కార్యదర్శి రవికుమార్ యాదవ్ , కోశాధికారి గోపాల్ ముదిరాజ్ తదితరులుపాల్గొన్నారు .అలాగే సంఘ కార్యవర్గ సభ్యులు తైద శ్రీను, గొడుగు రాజేష్ నాని, కేశవులు, రాజు, బాబా, యూనిస్ మరియు సలహాదారులు రాఘవులు, సత్యం యాదవ్, హబీబ్, రాములు గారు సహకరించారు. ఈ కార్యక్రమానికి భోజన వసతి కల్పించిన చిక్క వెంకటరమణ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మెగా హెల్త్ క్యాంపు మరియు రక్తదాన శిబిరం, ఉచిత మందుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించినందుకు మా ప్రొఫెషనల్ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ వెల్ఫేర్ అసోసియేషన్ సంఘం తరపున ఎస్.వి.ఎస్. హాస్పిటల్, మహబూబ్‌నగర్ యాజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఆశాలకు పెండింగ్ పారితోషికం వెంటనే విడుదల చేయాలి



**మాగనూర్ మేజర్ న్యూస్ :** ఆశా కార్యకర్తలకు జులై నెల పారితోషికం వెంటనే విడుదల చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పుంజనూర్ ఆంజనేయులు, ఆశ యూనియన్ జిల్లా కార్యదర్శి గౌరమ్మ డిమాండ్ చేశారు. మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా ఆశా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో భాగంగా మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు , ఆశ యూనియన్ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ ఆశ వర్కర్లకు ప్రతినెల రెగ్యులర్గా పారితోషికం అందజేసి, ఫిక్స్ వేతనం రూ.18 వేల ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణ మండల అధ్యక్షురాలు అనురాధ ,మాగనూరు మండల నాయకులు అనంతమ్మ, సరిత, సుమిత్ర, శృతి, రత్నమ్మ, రేణుక, శివమ్మ, ఆశమ్మ, మల్లమ్మ, మహాదేవమ్మా, తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి మాదకద్రవ్యాలు అమ్ముతున్న వ్యక్తులను పట్టుకున్న పోలీసులు



**మక్తల్ మేజర్‌న్యూస్:** పట్టణ కేంద్రంలోని నారాయణ పేట రోడ్డు శివారులోని నవోదయ వెంచర్‌లో అక్కడ ముగ్గురు వ్యక్తులు మాదకద్రవ్యాలు, గంజాయి కలిగి అమ్ముతున్నారన్న పక్కసమాచారంతో మక్తల్ పోలీసులు దాడులు నిర్వహించి పట్టుకున్నారు. వారి వివరాలు %ూ%1.భాను ప్రసాద్ గౌడ్ %ా/ా% కృష్ణయ్య గౌడ్ ,వయసు:22సం.రాలు, వాకిటి వాడ,కర్ని గ్రామం, మక్తల్ మండలం, %ూ%2.నీరిడి సాయిరాం %=/శీ% చర్ల ఇటిక్యాల గ్రామం, తాడూర్ మండలం, నాగర్‌కర్నూలు, %ూ%3. మంథని సాయికుమార్ %=/శీ% చర్ల ఇటిక్యాల గ్రామం, తాడూర్ మండలం, నాగర్ కర్నూలు గా గుర్తించారు వారి వద్దనుండి 150 గ్రాముల గంజాయి, 5000/- రూ. ల నగదు, 03 సెల్ ఫోన్ లు స్వాధీనం చేసుకుని వారిపై ఎన్ డిపిఎస్ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి తెలిపారు. మక్తల్ మండలంలో ఎవరైనా గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలను సేవించిన, నిల్వ ఉంచిన ఎవరికైనా అమ్మిన అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ తెలిపారు. యస్ ఐ తో పాటు మక్తల్ పోలీసులు మనోహర్ రెడ్డి,నరేష్, శశిధర్,శ్రీను ఉన్నారు.

## చిరుత పులి దాడి



**గండీడ్ మేజర్ న్యూస్:** లింగాయపల్లి గ్రామానికి చెందిన గప్ప నరేష్ రంగారెడ్డి పల్లి నుంచి లింగాయపల్లి గ్రామానికి బైక్ పై వెళ్తుండగా అదే సమయంలో రోడ్డు దాటుతున్న చిరుత పులి అతనిపై దాడి చేసి పారిపోయినట్లు బాధితుడు తెలిపాడు. చిరుత పులి దాడిలో స్వల్పంగా గాయపడి తృటిలో తప్పించుకున్నాడు.చిరుత పులి దాడి చేసిన విషయము తెలుసుకున్న పరిసర గ్రామస్తులు భయాందోళన చెందుతున్నారు. తక్షణమే ఫారెస్ట్ అధికారులు చిరుత పులిని బంధించాలని కోరారు.

## గణేష్ మండపం నిర్వాహకులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలి



**కోడేరు, మేజర్ న్యూస్:** మండలంలోని పలు గ్రామాలలో గణేష్ ఉత్సవాలను పురస్కరించుకునే మండపాలను ఏర్పాటు చేయదలచిన గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు తప్పకుండా ఆన్లైన్లో అప్లై చేసుకోవాలి అని కోడేరు ఎస్సై జగదీశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. అలా అప్లై చేసి డౌన్ లోడ్ చేసుకొన్న ఒక కాఫీని పోలీస్ స్టేషన్ లో సమర్పించాలి, మరొక కాపీని మండపం దగ్గర ఉంచాలి. సంబంధిత అధికారులు తనిఖీ చేయడానికి వస్తే అట్టి దరఖాస్తు చేసుకున్న కాఫీని చూపించాలి అని ఆయన సూచించారు.

## ఈశ్వర్ మందిరం దగ్గర రహదారి ప్రమాదకరం



**ఊట్కూర్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని ఈశ్వర్ మందిరం దగ్గర జంగం సుగురయ్య ఇంటి వద్ద ప్రధాన రహదారిపై ఉన్న కల్వర్ట్ తీవ్రంగా దెబ్బతింది. ఏడాది రోజులుగా సమస్య ఉన్నా అధికారులు పట్టించుకోకపోవడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. స్థానికుల మాటల్లో%–% "మేము చాలాసార్లు ఫిర్యాదు చేశాం. కానీ ఎవరూ స్పందించలేదు. ఇక్కడ తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి" అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే కల్వర్ట్‌ను మరమ్మతు చేసి ప్రమాదాలను నివారించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## ప్రమాదకరంగా ప్రధాన కూడలి



**తెల్కపల్లి మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని వివేకానంద చౌరస్తాలో ప్రధాన రోడ్లపై వర్షపు నీటి మడుగులు ఏర్పడి వాహనదారులు రాకపోకలకు ప్రమాదకరంగా మారింది, సమస్య తీవ్రతను ఎన్నోసార్లు అధికారుల దృష్టికి ప్రజలు తీసుకెళ్లిన పట్టించుకునే పరిస్థితి లేకుండా పోతుంది, ఈ సమస్యపై ప్రజలు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నారు, గ్రామంలో పారిశుధ్యం లోపించింది, ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే తగిన చర్యల ద్వారా సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి - జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** జిల్లాలో గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాల వలన ప్రజలకు ఎటువంటి ఇబ్బంది తలెత్తకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లాకలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వి.సి.కాన్ఫరెన్స్ హాల్ నుండి వర్షాలు, సహాయక చర్యలు, ఇందిరమ్మ ఇండ్లు, ఇతర ప్రాధాన్య కార్యక్రమాలపై ఎం.పి.డి.ఓ.లు,తహశీల్దార్‌లు, ఎం.పి.ఓ.లు, ఏ.పి.ఎం.లు, ఏ.పి.ఓ.లు, పంచాయతీ కార్యదర్శులతో వెబెక్స్ సమావేశం నిర్వహించి సమీక్షించి ఆదేశాలు జారీ చేశారు. లో కాజ్ వే లు రోడ్లు పైకి వరద నీరు వచ్చిన చోట ట్రాపిక్ మళ్లించి తగు ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. వర్షాల కారణంగా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పారిశుధ్య చర్యలు చేపట్టాలని ఎం.పి.ఓలు, పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల ప్రగతి ని సమీక్షించారు. స్థానిక సంస్థల ఎన్నికల సంబంధించి ఓటర్ మ్యాపింగ్ నిర్వహించాలని ఆదేశించారు. డి.ఆర్. డి. ఓ ద్వారా కమ్యూనిటీ సోక్ పిట్ లు,ఇతర పనులు జాతర ద్వారా పనులు చేపట్టాలని సూచించారు. ఈ వెబెక్స్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, జడ్.పి.సి.ఈ.ఓ వెంకటరెడ్డి, డి.ఆర్.డిఓ నరసింహులు, డి.పి.ఓ పార్థసారథి, గృహ నిర్మాణ శాఖ పిడి వైద్యం భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## వైద్యులపై దాడులు బాధాకరం - ప్రోగ్రెస్సివ్ థింకర్స్ ఫోరం



**పాలమూరు మేజర్ న్యూస్ :** రోగులకు పునర్జన్మను ఇచ్చే వైద్యులపై దాడులు చేయడం అత్యంత బాధాకరమని పలు ప్రజా సంఘాల ప్రతినిధులు, న్యాయవాదులు, విద్యా సంస్థల ప్రతినిధులు, వైద్యులు అన్నారు. నాణ్యమైన విద్య, వైద్య రంగానికి పేరుగాంచిన పాలమూరులో కొందరు వ్యక్తులు స్వార్థ బుద్ధితో డబ్బు వసూలు చేసేందుకు ప్రైవేటు ఆసుపత్రుల వైద్యులు, ఆస్పత్రులపై చేయడం పట్లవారు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని రెడ్ క్రాస్ భవనంలో ప్రోగ్రెసివ్ థింకర్స్ ఫోరం ఆధ్వర్యంలో "వైద్య వృత్తిపై దాడులు, సమాజం పై దాని ప్రభావం" అంశ పై జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రముఖ న్యాయవాది మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ బెక్కం జనార్ధన్ అధ్యక్షత వహించారు. సీనియర్ న్యాయవాది ఎన్పీ.వెంకటేష్, న్యాయవాదులు వీర బ్రహ్మాచారి, పరమేష్ గౌడ్, వెంకటయ్య, జ్ఞాన భారతి పాఠశాల, జలజం జూనియర్ కళాశాల కరస్పాండెంట్లు లక్ష్మణ్, రమేష్ గౌడ్, ఐఎంఏ అధ్యక్షులు రామ్మోహన్, వైద్యులు మధుసూదన్ రెడ్డి, ఆయా సంఘాల ప్రతినిధులు ప్రభాకర్, కురుమూర్తి, ప్రశాంత్, రాయి కంటి రాందాస్, కురుమయ్య మాట్లాడుతూ వైద్యులపై దాడులను ఖండించారు. రాజకీయాలు, పార్టీలకతీతంగా వైద్యులకు రక్షణగా నిలవాలన్నారు. వైద్యులపై దాడులు చేయడం వల్ల పేద, మధ్య తరగతి ప్రజలకు ఎక్కువ ఖర్చుతో వైద్యం అందకుండా పోతుందని, కార్పోరేట్ వైద్యం చేయించుకోలేక ప్రాణాలు కోల్పోయిన ప్రమాదం పెరుగుతుందని, ఫలితంగా సమాజానికి తీవ్ర నష్టమని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వైద్యులు విజయ్ కాంత్, నర్సింహులు, రాఘవేంద్ర కుమార్, శ్రీధర్ రెడ్డి, చిరంజీవి, నాయకులు వీరాంజ నేయులు, సురేష్, భరత్, రాము,పాల్గొన్నారు.

## ఘనంగా ఫోటోగ్రాఫర్ల దినోత్సవం : పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్ సతీమణి కవిత



**దేవరకద్ర మేజర్‌న్యూస్:** మండలకేంద్రంలోని స్థానిక శ్రీనివాస గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో ఫోటోగ్రాఫర్ దినోత్సవం సందర్భంగా మండలంలోని ఉన్నటువంటి ప్రతి ఒక్క ఫోటోగ్రాఫర్ అందరూ కలుసుకొని ఫోటోగ్రాఫర్ దినోత్సవం వేడుకలను ఘనంగా కన్నుల పండుగ కొనసాగించారు దానిలో భాగంగానే బ్లడ్ డొనేషన్ కార్యక్రమాన్ని కూడా ఏర్పాటు చేశారు అనంతరం ముఖ్య అతిథిగా వచ్చినటువంటి ఎమ్మెల్యే జిఎంఆర్ సతీమణి కవిత మధుసూదన్ రెడ్డి. మరియు రాజకీయ ప్రముఖులు కోన రాజశేఖర్ స్థానిక ఎస్సై నాగన్న పాల్గొన్నారు అనంతరం వారు మాట్లాడుతూ ప్రకృతి అందాలు రేపటి గురించి తెలుసుకోవాలంటే ఫోటో ఉంటేనే చూసుకోవడానికి వస్తుంది. ఈ కార్యక్రమంలో దేవరకద్ర ఎస్సై నాగన్న .మేదర సంఘం రాష్ట్ర నాయకులు కోన రాజశేఖర్. ఫోటోగ్రాఫర్ల మండల అధ్యక్షులు మరియు ఫోటోగ్రాఫర్ల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు భీమా చేయించుకోవాలి

## - ఎస్బిఐ బ్రాంచ్ మేనేజర్ మృదల్ మోహన్



**లింగాల, మేజర్ న్యూస్ :** ప్రతీ ఒక్కరు బీమా చేయించుకొని ధీమాగా ఉండాలని లింగాల ఎస్బిఐ బ్రాంచ్ మేనేజర్ మృదల్ మోహన్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని శాయిన్‌పేట గ్రామంలో జనసురక్ష సచ్చురేషన్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు జీవిత, ప్రమాద బీమా పథకాలను సద్విని యోగం చేసుకోవాలని 18 నుంచి 50 సంవత్సరాల లోపు వయసున్న వారు ప్రధానమంత్రి జీవన్ జ్యోతి పథకం, 18 నుంచి 70 సంవత్సరాల వయస్సు ఉన్నవారు ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకాలను సద్వినియోగం చేసుకొని ప్రమాదవశత్తు, సాధారణ మరణం సంభవించినప్పుడు కుటుంబ సభ్యులకు రెండు లక్షల రూపాయలు ప్రమాద బీమా జీవిత బీమా లభిస్తుందని తెలిపారు. అదే విధంగా అటల్ పెంక్షన్ యోజన, సుకన్య సమృద్ధి యోజన, బ్యాంకు ఖాతాల నిర్వహణ, ఈకేవైసీ, నామినీ, ఆన్‌లైన్ మోసాలపై క్లుప్తంగా వివరించారు. కార్యక్రమంలో ఆర్థిక అక్షరాస్యత కేంద్రం లింగాల కౌన్సిలర్లు ఎండి మన్సూర్, జరుప్లా రూపేష్, శ్రీశైలం, గ్రామస్తులు చందర్, ఉసెన్, బ్యాంక్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# వర్షానికి పెసర, పత్తి, కంది నేలపాలు

## - భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా నాయకులు మొగులప్ప



**దామరగిద్ద మేజర్‌న్యూస్:** మండలపరిధిలోని లింగారెడ్డిపల్లి తో పాటు మండలంలో అన్ని గ్రామాలలో గత 20 రోజుల నుండి ఎడతెరపి లేకుండా కురుస్తున్నవర్షాలతో రైతులు వేసుకున్న పెసర అలచంద, మిరప, పత్తి పంటలకు అపార నష్టం వాటిల్లిందని మది రాజ్ మండల అధ్యక్షులు భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా నాయకులు లింగారెడ్డి పల్లి మొగులప్ప ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేతికొచ్చిన పెసర పంట పూర్తిగా వర్షానికి మొలకెత్తడం జరిగిందన్నారు. అంతేకాకుండా కంది, పత్తి పంటలు దెబ్బతిన్నాయని, మొత్తం మీద మండలంలోని వందల ఎకరాల్లో పెసర పంట పూర్తిగా వర్షానికి నష్టపోయిందన్నారు.ప్రభుత్వం రైతాంగాన్ని దృష్టిలోఉంచుకొని రైతులకు నష్ట పరిహారం అందించాలని ఆయన డిమాండు చేశారు.

# ప్రతిభకు వేదికగా ఊట్కూర్ బోధనోపకరణాల మేళా



**ఊట్కూర్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో గురువారం మండల స్థాయి బోధనోపకరణాల మేళా ఘనంగా జరిగింది. మండలంలోని పాఠశాలల ఉపాధ్యాయులు తమ ప్రతిభను చూపిస్తూ వివిధ రకాల బోధనోపకరణాలను ప్రదర్శించారు. ఎంఈఓ మాధవి మాట్లాడుతూ "బోధనోపకరణాలు పాఠాలను సులభంగా అర్థమయ్యేలా చేస్తాయి. చార్టులు, నమూనాలు విద్యార్థుల్లో ఆసక్తిని పెంచుతాయి. ఇలాంటి మేళాలు ఉపాధ్యాయుల ప్రతిభను బయటకు తెస్తాయి" అని అన్నారు. తెలుగు, ఇంగ్లీష్, గణితం, పరిసరాల విజ్ఞానానికి సంబంధించిన మోడళ్లు ఆకట్టుకున్నాయి. ఉత్తమ బోధనోపకరణాలను ఎంపిక చేసి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్లు కుసుమరెడ్డి, గౌరమ్మ, సత్యనారాయణ, తపస్ మండల అధ్యక్షుడు కృష్ణ, కార్యదర్శి గోపాల్, పీఆర్‌టీయూ అధ్యక్షుడు గోవర్ధన్, కార్యదర్శి నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కేర్ టేకర్ ఏఎన్ఎం పోస్టుల భర్తీకి ఆహ్వానం



**ధన్వాడ మేజర్ న్యూస్ :** ధన్వాడ మండల కేంద్రంలోని కేజీబీవీ (మోడల్ స్కూల్) ధన్వాడలో కేర్ టేకర్ %ఽ% ఏఎన్ఎం పోస్టుల భర్తీ కోసం అర్హులైన వారి నుంచి దరకస్తులు ఆహ్వానిస్తునట్లు గాయత్రి మండల విద్యాధికారి ధన్వాడ పత్రిక ప్రకటనలో తెలిపారు. విద్యా అర్హత కేర్ టేకర్ పోస్ట్ కొరకు డిగ్రీ మరియు బీఈడీ పూర్తి చేసి ఉండాలి. ఏఎన్ఎం: ఇంటర్ మరియు ఎం పి హెచ్ డబ్ల్యు పూర్తి చేసి ఉండాలి అర్హులైన వారు 20.08.2025 (బుధవారం) నుండి 22.08.2025 (శుక్రవారం) సాయంత్రం 4 గంటలలోపు కేజీబీవీ ధన్వాడలో దరఖాస్తు చేసుకోవాలని ఆమె తెలిపారు.

# పెండింగ్‌లో ఉన్న కేసులను రాజీమార్గం పరిష్కారించుకోవాలి

## - ప్రధాన న్యాయమూర్తి శ్రీ బోయ శ్రీనివాసులు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జరిగిన పోలీస్ అధికారులతో జరగబోయే జాతీయ లోక్ అదాలత్‌ను ఉద్దేశించి జిల్లా ప్రధాన న్యాయమూర్తి బోయ శ్రీనివాసులు మాట్లాడుతూ సెప్టెంబర్ 13న శనివారం జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహించబడుతుందని న్యాయమూర్తి జిల్లా అధికారులకు ఈ సందర్భంగా తెలిపారు. ఈ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకుంటే కేసులు త్వరగా పరిష్కారమై సత్వర న్యాయం అందుతుందని తెలిపారు. ప్రజలు సెప్టెంబర్ 13న జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకొని తమ తమ కేసులను రాజమార్గం ద్వారా, పరిష్కారం పొందేలా చూడమని ఈ సందర్భంగా పోలీస్ అధికారులకు రాజీమార్గం ద్వారా అధిక సంఖ్యలో సమస్యలను పరిష్కారం చెయ్యాలని, కోర్టులో ఇదివరకు పెండింగ్లో ఉన్న కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని ఇట్టి అవకాశాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని ప్రధాన న్యాయమూర్తి బోయ శ్రీనివాసులు తెలిపారు. ఈ లోక్ అదాలత్ లో మీకు తెలిసిన వాళ్లపై ఏమైనా కేసులు ఉంటే వాటిని రాజీ చేసుకొని కోర్టుకు హాజరైనట్లయితే ఆ కేసులను పూర్తిగా క్లోజ్ చేయడం జరుగుతుందని అన్నారు. యాక్సిడెంట్ కేసులు, కొట్టుకున్న కేసులు,చీటింగ్ కేసులు, వివాహ బంధానికి సంబంధించిన కేసులు, చిన్న చిన్న దొంగతనం కేసులు, కరోనా సమయంలోని పెండింగ్ లో ఉన్న కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, ఇతర రాజీ పడదగు కేసులలో ఈ నేషనల్ లోక్ అదాలత్లో రాజీ చేసుకుని క్లోజ్ చేసుకోవచ్చని ఆయన పోలీస్ అధికారులకు ఆదేశించారు కార్యక్రమంలో జడ్జి వింధ్య నాయక్, బి మనోజ్ కుమార్ ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# ప్రాధాన్యత రంగాలకు అధిక మొత్తంలో రుణాలు మంజూరు చేయాలి

## - జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** ప్రాధాన్యత రంగాలైన అగ్రికల్చర్, ఎంఎస్ ఎం ఈ, అగ్రికల్చర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్, ఎన్ఆర్ఎల్ఎం, పీఎం ఈజీపి పథకాల కింద త్వరితగతిన అధిక మొత్తంలో రుణాలు మంజూరు చేసి నారాయణపేట జిల్లా అభివృద్ధికి తోడ్పడాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లోని వీసీ హాల్‌లో కలెక్టర్ అధ్యక్షతన డీసీసీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బ్యాంకర్లు వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత ఇచ్చి సకాలంలో రుణాలు మంజూరు చేయాలన్నారు. సమావేశంలో లీడ్ బ్యాంకు మేనేజర్ విజయ్ కుమార్ వార్షిక ప్రణాళిక 2025-26 జూన్25 తో ముగిసిన తొలి ఆర్థిక త్రైమాసికం సంవత్సరానికి రూ. 4204.49 కోట్ల బడ్జెట్ కి గాను 809.25 కోట్ల రుణాలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఇది వార్షిక ప్రణాళికలో 19.25 శాతం, ఎంఎస్ఎంఈ సెగ్మెంట్ కు సంబంధించి రూ. 310.30 కోట్ల బడ్జెట్ లో 90.03 కోట్ల వ్యవసాయేతర రుణాలు మంజూరు చేయడం జరిగిందని చెప్పారు. ఇది వార్షిక బడ్జెట్ లో 29.01 శాతమని, మొత్తం ప్రాధాన్యత రంగానికి రూ.3833.48 కోట్ల బడ్జెట్ కేటాయించగా రూ. 623.96 కోట్ల రుణాలు మంజూరు చేయడం జరిగిందని ఇది వార్షిక బడ్జెట్ లో 16.28 శాతంగా నమోదైనట్లు ఆయన వివరించారు. ఆర్బీఐ ఏజీఎం గోమతి మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ పథకాలైన జన్ సురక్ష పీ ఎం ఎస్ బి వై - 20, పీఎం జె జె బి వై - 436 ప్రీమియం తో నమోదు చేసుకుని 2 లక్షల ప్రమాద బీమా, 2 లక్షల వ్యక్తిగత భీమా పొందడం ద్వారా జీవిత భద్రత పొందవచ్చని తెలిపారు. ఇంతవరకు బ్యాంకుల్లో ఖాతా లేనివారు జీరో ఖాతా తెరుచుకుంటే ఈ సదుపాయం పొందవచ్చని చెప్పారు. అలాగే పీఎం జె డి వై ఖాతాలు పథకం ప్రారంభించి 10 సంవత్సరాలు కావస్తున్న సందర్భంగా అందరూ విధిగా ఆర్ ఈ కెవైసీ చేసుకోవాలని ఆయన సూచించారు. ఎల్ డి ఎం విజయ్ కుమార్ సమావేశ ఎజెండాలోని 9 అంశాలను చదివి వినిపించారు. సమావేశంలో స్వయం సహాయక సంఘాలకు, సూక్ష్మ తరహా పరిశ్రమలకు 148, చిన్న తరహా పరిశ్రమలకు 162.30 మొత్తంగా ఎం ఎస్ ఎం ఈ రంగానికి 310.30 కోట్లు, ఇతర వ్యవసాయేతర రంగాలకు 52.24 కోట్ల రుణాలు మంజూరు చేయాలని నిర్దేశించారు. మొత్తం ప్రాధాన్యత రంగాలకు రూ.3833.48 కోట్ల వరకు రుణాలు మంజూరు చేయాలని రుణ ప్రణాళిక ను నిర్దేశించారు. ఈ సమావేశంలో నాబార్డు డీడీఎం షణ్ముఖ చారి, ఎస్.బీ.ఐ సీఎం క్రెడిట్ జఫ్ఫార్ మొయినుద్దీన్, టిజీబి రీజినల్ మేనేజర్ సత్యనారాయణ, యూబీ ఐ ఏటీఎం మురళీకృష్ణ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్, వివిధ బ్యాంకుల ప్రతినిధులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఆశా వర్కర్లకు జూలై నెల పారితోషకాలు వెంటనే చెల్లించాలి సీఐటీయూ డిమాండ్



**ధరూర్ మేజర్ న్యూస్:** మండల పరిధిలో రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న ఆశా వర్కర్లకు జూలై నెల పారితోషకాలు వెంటనే చెల్లించాలని తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్(సిఐటియు అనుబంధం) జిల్లా ఉపాధ్యక్షులు కె. పద్మ డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం ఉప్పేర్ పి.హెచ్.సి ముందు ధర్నా నిర్వహించి స్థానిక అధికారికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో ఉన్న అధికారులు ఆశ వర్కర్ల పారితోషకాలను ప్రతి నెల ముగింపు(30) లోపు చెల్లించేవారని అన్నారు.కానీ జూలై నెల ఆశ వర్కర్ల పారితోషం ఇంకా చెల్లించకపోవడం వల్ల ఆశా వర్కర్లు తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇచ్చే అతి తక్కువ వేతనాన్ని సైతం సక్రమంగా ఇవ్వకపోతే తమ కుటుంబాలను ఏ విధంగా పోషించుకోవాలని ప్రశ్నించారు. 2021 జూలై నుండి డిసెంబర్ వరకు ఆరు నెలల పిఆర్సి ఏరియార్స్ వెంటనే చెల్లించాలని, గతంలో ఇచ్చిన హామీ ప్రకారం ఆశాలకు ఇన్సూరెన్స్ 50 లక్షల రూపాయలు చెల్లిస్తూ వెంటనే ఉత్తర్వులు జారీ చేయాలని, ప్రతి ఆదివారం మరియు పండుగ సెలవులు నిర్ణయిస్తూ వెంటనే ఉత్తర్వులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. కావున తక్షణమే జూలై నెల వేతనాన్ని ఆశాల ఖాతాలో జమ చేసి, ప్రతి నెల ముగింపు లోపు ఆశ వర్కర్లకు అందజేయాలని గతంలో ఇచ్చిన హామీలను అన్నిటిని అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆశ కార్యకర్తలు పద్మ, అబేదా, నర్సింగమ్మ, లక్ష్మి, వరలక్ష్మి, కల్పన,పద్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్యాలయాలు.. చిత్తడి చిత్తడి..

## - గదుల పెచ్చులు ఊడి పడే ప్రమాదం ఉంది - మరమ్మత్తులు చేపట్టండి



**చిన్నచింతకుంట, మేజర్‌న్యూస్:** ముసురు వర్షాలకు ప్రభుత్వ కార్యాలయాలు కారుతున్నాయి మండలకేంద్రం లోని మండలపరిషత్, తహసీల్దార్ కార్యాల యాలు 2003లో నిర్మించడమ జరిగింది 10ఏళ్లుగా వర్షాలకు కార్యాల యాలు కారుతున్న పట్టించుకునే నాధుడే కరువయ్యారని ఆయా శాఖల అధికారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు వర్షాలు కురిశాయి అంటే వరందాలు, సిబ్బంది ఉండే కార్యాలయాలు కారుతుండడంతో సిబ్బంది తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నిర్మాణ సమయంలో పైకప్పు ఎత్తుతగ్గులుగా వేయడంతో వర్షం నీరు నిల్వ ఉండడంతో గదులు ,వరండాలు ఉసురుతున్నాయని, భవిష్యత్తులో పెచ్చులు ఊడే ప్రమాదం కూడా ఉందని కార్యాలయాలకు వచ్చే మండల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా ఆయా శాఖల ఉన్నత స్థాయి అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధుల దృష్టి కి సారించి ప్రభుత్వ కార్యాలయాలను మరమ్మత్తులను చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# డాక్యుమెంట్ పోయినవి

బి శ్రీనివాసులు. తండ్రి దాసప్ప ఇంటి నెంబర్ 3-10-78 తూర్పు కమాన్, రాంనగర్, మహబూబ్‌నగర్ పట్టణంలో నివసిస్తున్నాను. నా యొక్క లింకు డాకుమెంట్ అనగా ఇంతియాజ్ హుస్సేన్ అను పేరుగల లింకు డాక్యుమెంట్స్ పోయినవి. ఇవి ప్లాట్, ప్లాట్ నెంబర్ 184,185,186, సర్వే నెంబర్లు 289, 290, 291, 307/పి 38,309/పి , 313, 303, 304, 305, 306 మరియు 310/పి భగీరథ కాలనీ క్రిస్టియన్ పల్లి మహబూబ్‌నగర్‌కు సంబంధించిన డాక్యుమెంట్స్ పోయినవి. ఎవరికైనా దొరికినచో వి.శ్రీనివాసులు. 9440319185 ఇవ్వగలరు.

## ప్రమాదకర గుంతలను పూర్చండి సార్





**తెలకపల్లి మేజర్‌న్యూస్:** ప్రధాన రహదారి వెంట ఏర్పడిన ప్రమాదకర గుంతలను వెంటనే పూడ్చాలని వాహనదారులు అధికారులను ప్రజలు కోరుతున్నారు, మండగుల కేంద్రం నుంచి అచ్చంపేట వెళ్లే ప్రధాన రహదారి వెంట స్థానిక వంతెన వద్ద పెద్ద గుంత ఏర్పడి వాహనదారులకు ప్రమాదకరంగా మారింది, అదే విధంగా ప్రధాన రహదారి వెంట తెలకపల్లి సమీపంలోని కల్వకుర్తి రోడ్డు మలుపు కూడలి వద్ద ప్రమాదకరంగా గుంత ఏర్పడింది, ఆయా చోట్ల ద్విచక్ర వాహనదారులు కింద పడిపోతూ గాయాల పాలవుతున్నారు. ఆర్ అండ్ బి అధికారులు వెంటనే స్పందించి తగిన చర్యల ద్వారా ప్రమాదకర గుంతలను మరమ్మతు చేసి ఆదుకోవాలని కోరుతున్నారు.

## అలుగు గంగ పూజ చేసిన రైతులు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట మండలం బోయిన్ పల్లి చెరు వు మంగళవారం అలుగు పారింది. అలుగు పారడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తూ అలుగు వద్ద గంగ పూజను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు ,గోవిందు,చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## వెక్కిరిస్తున్న క్రీడా మైదానాలు

### - మందు బాబులకు అడ్డాగా మారిన క్రీడా ప్రాంగణాలు



**ధన్వాడ మేజర్ న్యూస్ :** గ్రామీణ క్రీడలకు ప్రోత్సహాన్ని అందించే దిశగా పల్లె ప్రగతిలో భాగంగా ఏర్పాటు చేసిన క్రీడా మైదానాలు నవ్వులాటగానే కనిపిస్తున్నవి గ్రామీణ ప్రాంతంలోని క్రీడాకారులకు ప్రోత్సహించాలని భావించి ఏర్పాటుచేసిన తెలంగాణ క్రీడా ప్రాంగణాలు సౌకర్యాలు లేక వెక్కిరిస్తున్నాయి గ్రామీణ,పట్టణ ప్రాంతాల్లో యువతను క్రీడాకాలను ప్రోత్సహిస్తూ వారిలోని నైపుణ్యాలను వెలికి తీసి క్రీడాలో రాణించేందుకు వీలుగా గత ప్రభుత్వం క్రీడా మైదానాలను ఏర్పాటు చేసింది. నిర్వహణ లోపంతో అవి నిరుపయోగంగా మారుతున్నయి. ధన్వాడ మండలం యాంనోని పల్లి గ్రామ శివారూలో తెలంగాణ క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేశారు.బోర్డులు తగిలించిన కనీస సౌకర్యాలు శిక్షణ ఇచ్చేందుకు శిక్షకుల ఏర్పాటు వంటివి లేకపోవడంతో క్రీడ మైదానాలు నిరుపయోగంగా మారాయి.కొన్ని మైదానాల్లో ఆ బోర్డులకు పేర్లు లేకుండా పోయాయి రెండు పోల్స్ ఎకర్స్ సైజ్ బారను ఏర్పాటు చేసి వదిలేశారు. ఆటలు ఆడే పరిస్థితి లేదు.చాలా క్రీడా ప్రాంగణాలు చెట్లు పిచ్చి మొక్కలతో అధ్వానంగా ఉన్నవి. క్రీడ మైదానాల నిర్వహణను పట్టించుకోకపో వడంతో అలంకరంగా మారయి. క్రీడ మైదానాలకు కేటాయించిన డబ్బులు వృధా అయిందనే విమర్శలు ప్రతి గ్రామాలలో వెల్లవెత్తుతున్నయి.

## కస్తూర్బా గాంధీ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన తాసిల్దార్ శ్రీనివాసులు



**పెద్దకొత్తపల్లి. మేజర్‌న్యూస్:** పెద్దకొత్తపల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని మంగళవారం మండల తహసిల్దార్ శ్రీనివాసులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని రికార్డులను పరిశీలించి సిబ్బంది, ఉపాధ్యాయులు సమయపాలన కచ్చితంగా పాటించాలని సూచించారు. భోజనశాలను సందర్శించి విద్యార్థినులకు అందిస్తున్న భోజనం, వంట కోసం ఉపయోగిస్తున్న కూరగాయలను పరిశీలించారు. విద్యార్థినులకు మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందించాలని ఎస్ఓకు సూచించారు. తరగతి గదులను సందర్శించి విద్యార్థినులతో సంభాషించారు. సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని అవగాహన కల్పించారు. విద్యార్థినులు క్రమశిక్షణగా చదువుకోవాలని సూచించారు.

## శ్రీశ్రీశ్రీ జమ్ములమ్మ అమ్మ వారికి పట్టువస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే



**గద్వాల మేజర్ న్యూస్:** మంగళవారం గద్వాల జిల్లా కేంద్రంలోని జమ్మిచేడు శ్రీశ్రీశ్రీ జమ్ములమ్మ పరశురాముడు స్వామి దేవాలయంలో శ్రీశ్రీశ్రీ జమదగ్ని సమేత శ్రీశ్రీశ్రీ జమ్ములమ్మ అమ్మవారి కళ్యాణోత్సవము సందర్భంగా గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి అమ్మవారికి సాంప్రదాయం ప్రకారం పట్టు వస్త్రాలను, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. దేవాలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు ఆలయ కమిటీ చైర్మన్,ఈవో,వేద బ్రాహ్మణులు పూర్ణకుంభంతో ఎమ్మెల్యేకి ఘనస్వాగతం పలికారు. శ్రీ జమ్ములమ్మ అమ్మ వారి ఆలయం నూతన వెండి ద్వారం (తలుపుల) ను ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి వేదపండితులచేసాంప్రదాయబద్ధంగా శ్రావణమాసం చివరి మంగళవారం పురస్కరించుకొని పచ్చటి పందిరిలో లోక జనని జమదగ్ని సమేత శ్రీ జమ్ములమ్మ అమ్మ వారి కళ్యాణోత్సవము కళ్యాణం కమనీయం మంగళ వాయిద్యాలతో నిర్వహించడం జరిగినది. అనంతరం ఎమ్మెల్యేకి ,ఆలయ చైర్మన్ ,ఈఓ శాలువాతో సత్కరించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నడిగడ్డ ప్రజల ఇలవేల్పు అయిన శ్రీ జమ్ములమ్మ అమ్మవారి కళ్యాణ మహోత్సవం 5వ వార్షికోత్సవం లో గత సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా అంగరంగ వైభవంగా కళ్యాణ మహోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆలయం కమిటీ చైర్మన్ బోయ వెంకటరాములు, ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ కురువ హనుమంతు, మాజీ జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడు, జిల్లా సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి జి. వేణుగోపాల,మాజీ ఎంపీపీలు విజయ్, రాజారెడ్డి, మాజీ చైర్మన్ సతీష్, మాజీ కౌన్సిలర్ మురళి, శ్రీను ముదిరాజ్, ఆలయం కమిటీ డైరెక్టర్స్, నాయకులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఊరేగింపుతో పెద్ద చెరువుకు పూజలు



**ఊట్కూర్ మేజర్‌న్యూస్:** అల్పపీడన ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాల వలన ఊట్కూరు మండల కేంద్రంలోని పెద్ద చెరువు నిండిపోవడంతో అలుగు పారుతోంది. 797.07 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించే ఈ చెరువు నిండిపోవడంతో గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం పాతపేట వీధిలోని మాజీ సాగునీటి సంఘం అధ్యక్షుడు కీర్తిశేషులు కుంటిమారి లక్ష్మన్న ఇంటి వద్ద ఆయన కుమారులు కుంటిమారి రాఘవేందర్ నాయుడు, కుంటిమారి రాకేష్, కుంటిమారి భీము వరద పాయసం వండి, డప్పుల చప్పుళ్ల నడుమ రైతులు, మత్స్యకారులు, గ్రామ యువకులతో కలిసి ఊరేగింపుగా పుర వీధుల గుండా చెరువుకు తీసుకెళ్లారు. అలుగు దగ్గర గంగామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలుగునీటిలో వరద పాయసం పోసి పంటలు బాగా పండాలని, చేపల సంపద పెరగాలని గ్రామస్తులు గంగామాతను కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎం.భాస్కర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు విగ్నేశ్వర్ రెడ్డి, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు ఎం.భరత్ కుమార్, మత్స్యకారుల సంఘం అధ్యక్షుడు వెంకట్రాములు, ప్రధాన కార్యదర్శి వసంత్ కుమార్, చాపలి రోషినప్ప, సూరం ప్రకాష్, ముద్దం రాము, ఎం.తిరుపతి, కె.ఊషప్ప, బి.రామ్‌చందర్, గీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి జగదీష్ గౌడ్, అడ్వకేట్ భరత్ కుమార్, నీరటి నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ జమ్ములమ్మ అమ్మవారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న జెడ్పి మాజీ చైర్ పర్సన్ సరిత



**గద్వాల ప్రతినిధి మేజర్‌న్యూస్:** జిల్లా గద్వాల పట్టణంలోని జమ్మిచేడు శ్రీశ్రీశ్రీ జములమ్మ పరశురాముడు స్వామి దేవాలయంలో శ్రీ జమదగ్ని సమేత శ్రీశ్రీశ్రీ జమ్ములమ్మ అమ్మవారి కళ్యాణోత్సవం వేడుకలో జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత హాజరైన్నారు. ఆలయ కమిటీ సభ్యులు దేవాదాయశాఖ అధికారులు మంగళ వాయిద్యాలతో స్వాగతం పలికారు. జమ్ములమ్మ అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు, అనంతరం శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా సరిత మాట్లాడుతూ నడిగడ్డ ఇలవేల్పు శ్రీశ్రీశ్రీ జమ్ములమ్మ అమ్మవారి 5వ వార్షికోత్సవ కళ్యాణ మహోత్సవంలో గత సంవత్సర మాదిరిగా అంగరంగ వైభవంగా కళ్యాణ మహోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించడం సంతోషకరమని, అమ్మవారి ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్రం,నడిగడ్డ ప్రాంతంలో రైతులకు సకాలంలో వర్షాలు పండాలి, రైతుల పండించిన పంటకు సరైన గిట్టుబాటు ధర రావాలి, రైతు అభివృద్ధి చెందాలి, వ్యాపార వ్యవహార, విద్యా వైద్య రంగాలలో కూడా సి.ఎం రేవంత్ రెడ్డి పాలనలో అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందాలని. అదేవిధంగా ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, నిండు నూరేళ్లు జీవించాలని మనస్ఫూర్తిగా అమ్మవారిని కోరినట్లు సరిత తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జమ్మిచేడు సురేష్, డిటిడిసి నర్సింహులు, భాస్కర్ యాదవ్, జమ్మిచేడు ఆనంద్, నాగరాజు, పాతపాలెం ఆనంద్ గౌడ్,డి.ఆర్.శ్రీధర్, టిఎన్ఆర్ జగదీష్, కొండపల్లి రాఘవేంద్ర రెడ్డి, వెంకటేష్, బిల్డర్ రామకృష్ణ, చేపల చిన్న,దడవాయి నర్సింహులు తదితరులు ఉన్నారు.

## ఐజ పట్టణంలో ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం



**ఐజ మేజర్‌న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మున్సిపాలిటీ కేంద్రంలో తెలంగాణ చౌరస్తా నందు లక్ష్మీ ఫోటో స్టూడియో దగ్గర ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని ఐజ మండలములోని ఫోటోగ్రాఫర్లు ఘనంగా నిర్వహించుకున్నారు. ముఖ్య అతిథులు అఖిలపక్ష కమిటీ నాయకులు నాగరదొడ్డి వెంకటరాములు, దండోరా ఆంజనేయులు, పులికల్ భీమన్న ఈ సందర్భంగా ఫొటోగ్రఫీని కనుగొన్న లూయిస్ డాగురే చిత్రపటానికి పూలమాలతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఫోటోగ్రాఫర్లు రామకృష్ణ, భాష,, మల్లికార్జున్, మాజీ అధ్యక్షుడు గోవిందు నాయుడు, మాజీ ఉపాధ్యక్షుడు నాగరాజు గౌడు, మాజీ జనరల్ సెక్రెటరీ తిరుమల్, సభ్యులు మమ్మద్, పరమేష్ నాయుడు, అశోక్ గౌడ్, మోహన్, నరేష్, శ్రీకాంత్ రెడ్డి, హరిప్రసాద్, విజయ్ కుమార్ గౌడ్, ఖదీర్ భాష, రాంబాబు గౌడు, రవి, వెంకటేష్, రాజేంద్ర గౌడు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల బస్సుల డ్రైవర్లు నియమాలు పాటించాలి : జిల్లా ఎస్పీ రావుల గిరిధర్



**వనపర్తి క్రైమ్ మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా ట్రాఫిక్ పోలీస్ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లాపరిధిలోని ప్రవేట్ స్కూలు బస్సుల డ్రైవర్లకు జిల్లా పోలీసు కార్యాలయ సమావేశ భవనంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ ముఖ్య అతిథిగా హాజరై పలుసూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. స్కూల్, యాజమాన్యాలు నైపుణ్యం గల డ్రైవర్లను నియమించుకోవాలని, పిల్లలను బస్సు ఎక్కించేటప్పుడు, దించేటప్పుడు నిర్దేశించిన ప్రదేశాల్లో మాత్రమే బస్సులను నిలుపుదల చేయాలన్నారు. స్కూల్ బస్సు డ్రైవర్లు మద్యం మత్తులో స్కూల్ బస్సులు నడిపినట్లు గుర్తిస్తే అలాంటి వారిపై ఎట్టి పరిస్థితుల ఉపేక్షించేది లేదని కఠిన చర్యలు తీసుకుంటామని, ఏదైనా ప్రమాదం జరిగితే స్కూల్ యాజమాన్యం పైన కేసు నమోదు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ, వీరారెడ్డి, డిసిఆర్బి డిఎస్పీ, ఉమామహేశ్వరరావు, స్పెషల్ బ్రాంచ్ సీఐ, నరేష్, వనపర్తి సీఐ, కృష్ణయ్య, రిజర్వ్ ఇన్స్పెక్టర్, శ్రీనివాస్, ట్రాఫిక్ ఆర్ఎస్సై, సురేందర్, ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది స్కూల్స్, డ్రైవర్స్ తదితరులు పాల్గొన్నారు.

## పడకేసిన పారిశుద్యం

### - ఎస్సీ ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు ఉన్న దళితవాడలో బురద మయం



**కోడేరు, మేజర్ న్యూస్:** మండలపరిధిలోని జనుంపల్లి గ్రామంలో అనేక ఏళ్లగా దళితవాడలో సిసి రోడ్లకు నోచుకోలేదు, సబ్ ప్లాన్ నిధులు లక్షల కోట్ల రూపాయలు ఉన్న మురిగిపోతునాయి తప్ప పాలకులు అధికారులు రోడ్లు వేసే దాంట్లో నిర్లక్ష్యం వహిస్తున్నారు అని సిపిఎం శాఖ కార్యదర్శి పి శివశంకర్ డిమాండ్ చేశారు. వర్షాకాలం వచ్చిందంటే రోడ్లు బురద మయం అవుతున్నాయి. అధికారులకు పాలకులకు దళితులు అంటే చిన్నచూపు చూస్తున్నారు. దళితుల అభివృద్ధి పట్టించుకోని పాలకులు తక్షణమే ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులతో పాటు ఎన్ఆర్ఈజిఎస్, నిధుల కింద లక్షల రూపాయలు వస్తున్నా దళితవాడలో సిసి రోడ్ల నిర్మాణం చేయకపోవడం శోచనీయమన్నారు, కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం మరియు స్థానిక మంత్రివర్యులు జోక్యం చేసుకొని తక్షణమే రోడ్లు, మురుగు కాలువలు నిర్మించి ప్రజలకు పారిశుద్ధాన్ని అందుబాటులోకి తీసుకురావాలని వారు ప్రభుత్వాని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామ కమిటి సభ్యులు పి. రామస్వామి, పి. ధర్మేందర్, కాలనీ యువకులు మహేష్, శివాన్స్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి అభ్యసన సామర్థ్యాలను పరిశీలించిన ఎంఈఓ రవీంద్రబాబు



**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మార్లబీడు ప్రాథమిక పాఠశాల మరియు ఉన్నత పాఠశాలను సందర్శించిన మండల విద్యాశాఖ అధికారి రవీంద్రబాబు మరియు ప్రార్థనకు హాజరయ్యారు. పాఠశాలలో డామేజ్ అయిన తరగతి గదుల(3) ను పరిశీలించారు. వివిధ సబ్జెక్టు లలో విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అలాగే ఉపాధ్యాయులు ప్రార్థన సమయానికి రావాలని సూచించారు.మరియు వంట గది పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని నాణ్యమైన ఆహారాన్ని వేడివేడిగా వడ్డించాలని మెనూ ప్రకారం ఉండాలని వంట ఏజెన్సీ వారికి సూచించారు.

## పాఠశాలలకు సెలవులు ప్రకటించండి : పీఆర్‌టీయుటుఎస్



**మహబూబ్‌నగర్ మేజర్ న్యూస్:** రాష్ట్రంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల విద్యార్థులకు కలుగుతున్న అసౌకర్యం దృష్ట్యా జిల్లాలోని పాఠశాలలకు సెలవు ప్రకటించాలని పీఆర్టీయూ తెలంగాణ మహబూబ్ నగర్ జిల్లా శాఖ జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్‌కు మంగళవారం వినతిపత్రం ఇచ్చారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో పాటు, మరో మూడు రోజులు తీవ్ర వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ హెచ్చరికలు జారీ చేసింది. దీనిని దృష్టిలో పెట్టుకొని వర్షాలలో పాఠశాలకు తడుచుకుంటూ రావడం, చలి వాతావరణం వల్ల విద్యార్థులు విషజ్వరాల బారిన పడే అవకాశం ఉండడంతో జిల్లాలోని అన్ని పాఠశాలలకు సెలవు ఇవ్వాలని డీఈఓను పిఆర్‌టియు తెలంగాణ జిల్లా అధ్యక్షుడు శ్యాంబాబు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నాగిరెడ్డి ,జిల్లా ప్రధాన కార్యదర్శి భూపతిసింగ్ ఠాకూర్ ,జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు శ్రీనివాస్ ,నవాబుపేట అధ్యక్షుడు శ్యాంసుందర్ రెడ్డి, జిల్లా నాయకులు శేఖర్ రెడ్డి ప్రాతినిధ్యం చేశారు.

## ఘనంగా బోనాల పండగ సంబరాలు



**శ్రీరంగాపురం మేజర్‌న్యూస్:** మండలంలోని పలు గ్రామాలలో పోలేరమ్మ బోణాల పండుగ ఎంతో ఘనంగా నిర్వహించారు. ఆడపడుచులు ఎంతో నిష్టతో బోనాలను పూజించుకొని సాయంత్రం సమయంలో పట్టు చీరలతో చిన్నారులు ముస్తాబయి బోనాలను తీసుకుని పోలేరమ్మ గుడి దగ్గరికి డప్పు సప్పులతో చిన్నారుల డాన్సులతో, ఆడపడుచుల బొడ్డెమాలతో ఎంతో ఆనందంగా గుడికి చేరుకొని అమ్మవారికి కొబ్బరికాయ కొట్టి పొట్టేళ్లను, కోడి పుంజులను మొక్కుబడిగా చెల్లించుకోవడం జరిగింది.

# కళ్ళుండి చూడలేని కబోదులారా

- బిఆర్‌యస్ నాయకులారా అబద్దపు ప్రచారాలు మానుకోవాలి
- మీరు మాట్లాడితే దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంది




**మదనపురం మేజర్ న్యూస్:** మదనపురం మండల కేంద్రంలో సమన్వయ కమిటీ కోఆర్డినేటర్ సుక్క మహేష్ ఆధ్వర్యములో ఏర్పాటు చేసిన పత్రిక విలేకరుల సమావేశ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మార్కెట్ యార్డ్ చేర్మెన్ పల్లెపాగ ప్రశాంత్ మరియు మండల నాయకులు పాల్గొని మాట్లాడుతూ గతంలో ఏమి చేశారు ఇప్పుడు ఏమిచేస్తున్నారు అక్కడ ఏమి జరిగింది అనే నిజనిజాలు తెలుసుకుంటే బాగుంటుంది. 2017 జనవరి 25 న శంకుస్థాపన చేశారు. శంకుస్థాపన అనంతరం ఈయొక్క బ్రిడ్జ్ ను గాలికి వదిలేసి పూర్తి చేయలేదు కారణం ఇక్కడ ఇసుక అమ్ముకోవడానికి లేని కారణంగా నిర్లక్ష్యం చేశారు2021లో నలుగురు ప్రాణాలు పోయిన సందర్భంలో మీరు చేసిన నిర్లక్ష్యని మభ్య పెట్టడానికి రెండు పిల్లర్లను కట్టారు . మీరు చేసిన పని కేవలం 9% శాతం మాత్రమే మీరు అడిగిన కమిషన్లకు బయపడి కాంట్రాక్టర్లు పారిపోయారు ఆగిపోయిన పనిని మా ఎమ్మెల్యే జిఎంఆర్ వచ్చాకే కాంట్రాక్టర్ల భుజం తట్టి మీ వెనుకాల నేను ఉన్నానని వెన్నెంట ఉండి బ్రిడ్జి పనిని ప్రారంభించి శర వేగంతో 90% శాతం పూర్తి చేసిన విషయం మర్చిపోయి మాట్లాడుతున్నారు. ప్రతిపక్ష నేతగా ఉండి ఆరోజు జిఎంఆర్ ఆధ్వర్యంలోరోడ్ పై ధర్నా చేస్తే 12 లక్షలు మంజూరు అయితే నామమాత్రపు బార్ గేట్లు పనులు చేయించి దాంట్లో కూడా కమిషన్లు దొబ్బారు. మీరు చేసిన పాపానికే వాళ్ళ తల్లుల ఉసురు తగిలి మీ నాయకుడు ఆల వెంకటేశ్వర్ రెడ్డిని ఇంట్లో కూర్చోపెట్టారు. అయ్యా బిఆర్ఎస్ నాయకుల్లారా కల్లుండీ చూడలేని కబోదలా మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి మీరు ఒక సివిల్ ఇంజనీరింగ్ అంటారు కదా ఒక బ్రిడ్జి నిర్మాణానికి అప్రోచ్ రోడ్లు ఉండవా అయొక్క టెండర్లను ఎందుకు పిలువలేదు ఈరోజు మా ఎమ్మెల్యే పై దుష్ప్రచారం చేయడం మానుకోవాలి. మా నాయకుడు గౌరవ ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి చేస్తున్న పనులను చూసి జీర్ణించుకోలేక రోడ్డు పైకి వచ్చి పిచ్చి కుక్కల్లాగా వాగుతున్నారు. మా నాయకుడు ఇక్కడ పని చేయడానికి వచ్చిండు. నియోజకవర్గ ప్రజలే ప్రాణంగా అహర్నిశలు ప్రజలమధ్యే ఉంటూ అనునిత్యం ప్రజల మధ్యనే ఉంటూ పార్టీలకు అతీతంగా పని చేస్తున్నాడు. అభివృద్ధి అంటేనే జిఎంఆర్ మిత్రులారా ఇకనైనా అబద్దాలు ఆపేసి నిజాలు మాట్లాడుకుంటే బాగుంటుంది. సరళసాగర్ ప్రాజెక్టే సైఫన్స్ ఓపెన్ అయ్యి అభివృద్ధి వైపు పరుగులు పెడుతుంది రైతులకళ్ళలో ఆనందం విలువడుతున్నాయి అదిచూసి ఓర్వలేక అవివేకంతో మాట్లాడుతున్నారు. అసాధ్యాలను సుసాధ్యం చేసే సమర్థుడు జీఎంఆర్ కనీవినీ ఎరుగని రీతిలో అనతికాలంలోనే దేవరకద్ర నియోజక వర్గ రూపు రేఖలు మార్చుతున్న దీర్ఘదర్శి జిఎంఆర్ పలు రంగాల్లో పెను మార్పులు తీసుకువచ్చి నియోజకవర్గ ప్రజల మన్నలను పొందిన వ్యక్తి మా ఎమ్మెల్యే జిఎంఆర్ అలాంటి వ్యక్తిపై దుష్ప్రచారం చేయడం సరికాదని సూచించారు. జిఎంఆర్ పాలన విషయంలో గానీ అభివృద్ధి పనుల విషయంలో గానీ ప్రశ్నించడానికి టిఆర్ఎస్ నాయకులకు గాని మాజీ ఎమ్మెల్యే కి గాని అర్హత లేదని ద్వాజమేత్తరు ఈరోజు నుంచి వారం రోజులు ఇంట్లో కూర్చొని జిఎంఆర్ జిఎంఆర్ వచ్చిన 18 నెలల్లో ఎన్ని పనులు జరిగాయి టిఆర్ఎస్ పాలనలో ఎన్ని పనులు జరిగాయో ఒక్కసారి గుర్తుకు చేసుకొని చర్చకు రావాలని సవాలు విసిరారు .మా జిఎంఆర్ అన్న గురించి బిఆర్ఎస్ నాయకులు గాని మీ మాజీ ఎమ్మెల్యే గాని మాట్లాడే అర్హత లేదని విమర్శించారు. మండలంలో ఉన్నటువంటి వివిధ గ్రామాల ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

## విజయవంతమైన ఎఫ్ఎల్ఎన్ మండల స్థాయి భోదనాభ్యసన సామాగ్రి(టిఎల్ఎం) మేళా



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల కేంద్రం లోని పీఎం శ్రీ జెడ్ పి ఎచ్ ఎస్ పాఠశాలలో ప్రాథమిక స్థాయి ( టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ )మేళా నిర్వహించడం జరిగింది. మండలం లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు వారు తరగతి గదుల్లో వాడుతున్న బోధన సామాగ్రి ప్రదర్శన చేయడం జరిగింది. ఈ కార్యక్రమం ను మండల విద్యాశాఖ అధికారి కృష్ణ రెడ్డి ప్రారంభం చేశారు. టిఎల్ఎంమేళాను ఎంపీడీఓ సాయిలక్ష్మి తిలకించి, పిల్లలకు ఇన్ని రకాలుగా నేర్పవచ్చా అని ఆశ్చర్యాన్ని వ్యక్తపరిచారు. అలాగే ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు మాట్లాడుతూ ఉపాధ్యాయులంరూ ఎప్పటికప్పుడు మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా సాంకేతికను జోడిస్తూ తరగతి గదిలో బోధనోపకరణాలు విరివిగా వాడుతూ విద్యా ప్రమాణాలు పెంచాలని సూచించారు. ఉపాధ్యాయులు తయారు చేసిన టిఎల్ఎం మేళాను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ యొక్క మేళా ద్వారా విద్యార్థులు అర్థం చేసుకొని చదువుతారు అని తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్లానింగ్ కోఆర్డినేటర్ నాగార్జున రెడ్డి,ఏ ఎం ఓ విద్యాసాగర్ ఎస్ ఓ శ్రీనివాస్ ,యాదయ్య శెట్టి ,ఆలోకిత్ ఫౌండేషన్ సభ్యులు యధునందన్ జి ఎచ్ ఎం ఎస్ సత్యనారాయణ, అన్నపూర్ణ ,ఎఫ్ ఏ సి జ్యోతి ,సత్యనారాయణ రెడ్డి పీఆర్టీయూ, షేర్‌కృష్ణరెడ్డి తపస్, ఉసెనప్ప టీపీటీఎఫ్, బాలాజీ యూటీఎఫ్ నాయకులు,వివిధ పాఠశాల ల పి ఎస్ ఎచ్ ఎం లు , విషయాల వారి న్యాయనిర్ణేతలు, ఉపాధ్యాయులు, సీఆర్పీ లు మహిపాల్, రాములు, ఆపరేటర్ నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు శ్రీ కురుమూర్తి బ్రహ్మోత్సవాల బహిరంగ వేలములు



**చిన్నచింతకుంట మేజర్‌న్యూస్:** మండలంలోని అమ్మాపూర్ గ్రామ సమీపంలో వెలసిన శ్రీ కురుమూర్తి స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా 2025 26 సం. రానికిగాను బుధవారం బహిరంగ వెలములు నిర్వహిస్తున్నట్లు దేవస్థాన చైర్మన్ గొని గోవర్ధన్ రెడ్డి ఆలయ ఈవో మదనేశ్వర్ రెడ్డిలు మంగళవారం తెలిపారు ఈ బహిరంగ వేలంలో ఆసక్తి ఉన్న పాటదారులు కొబ్బరికాయల అమ్ముకొనుట లడ్డు పులిహోర ప్రసాదము అమ్ముకొనుట తలనీలాల సేకరణ గాను వేరువేరుగా 5 లక్షల డిడి పూలు పూలదండలు పూజా సామాగ్రి వాహన సామాగ్రి అమ్ముకొనుట టెంకాయ చిప్పల సేకరణ దుకాణదారులకు విద్యుత్ లైటింగ్ వసతి కల్పించుట రంగులరాట్నం ఎగ్జిబిషన్ ఏర్పాటుకు గాను వేరువేరుగా రెండు లక్షల డిపాజిట్ చేయాల్సి ఉంటుందని వారు తెలిపారు చిన్న చింతకుంట లోని యూనియన్ బ్యాంక్ లో శ్రీ కురుమూర్తి స్వామి దేవస్థానం పేరుపై డిడి తీసి శ్రీ కురుమూర్తి దేవస్థాన కార్యాలయంలో బహిరంగ వేలము లకు నిర్వహణకు ఒక గంట ముందు ఆయా డిడి లతోపాటు ఆధార కార్డు జిరాక్స్ లను అందజేయాలని వారు తెలిపారు ఈ వేలంలో పాట దక్కించుకున్న హెచ్చుదారుడు ఐదు రోజులలో టెండర్ కు సంబంధించిన పూర్తి నగదును ఐదు రోజులలో చెల్లించాలని లేనిపక్షంలో అట్టి టెండర్ ను రద్దుచేసి మళ్లీ టెండర్ ను నిర్వహిస్తామని వారు తెలిపారు ఆసక్తి ఉన్న పాటదారులు గంట ముందే దేవస్థాన కార్యాలయంకు చేరుకోవాలన్నారు.

## సీపీఎస్ అంతమే పీఆర్టియు లక్ష్యం - జిల్లా అధ్యక్షులు వై. జనార్దన్ రెడ్డి




**కృష్ణ మేజర్ న్యూస్ :** ఉపాధ్యాయుల పాలిట శాపంగా మారిన సిపిఎస్‌ను అంతమచేయడమే పిఆర్టియుటిఎస్ లక్ష్యమని జిల్లా అధ్యక్షులు వై. జనార్దన్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ముఖ్య అతిథులు మండల విద్యాశాఖాధికారి నిజాముద్దీన్, పిఆర్టియు సంఘం సభ్యులు, కాంప్లెక్స్ హెడ్మాస్టర్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1న చేపట్టబోయే మహాధర్నా పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఒక రక్షణ కవచంలా పిఆర్టియు పనిచేస్తుందన్నారు. రాష్ట్రంలో అతిపెద్ద ఉపాధ్యాయ సంఘం పిఆర్టియుటిస్, సిపిఎస్ ను రూపుమాపి ఓపిఎస్ ను తీసుకువచ్చే బాధ్యత పిఆర్టియుటిఎస్ దన్నారు. కాబట్టి సెప్టెంబర్ 1 సోమవారం చేపట్టబోయే మహాధర్నా కు ఉపాధ్యాయులు, ప్రతి ఒక్కరూ అధిక సంఖ్యలో తరలి వెళ్లి మహా ధర్నాను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియుటిఎస్ గౌరవ అధ్యక్షులు నల్లే శివరాజ్,మండల అధ్యక్షులు ఢీ.శేఖర్, ప్రధాన కార్యదర్శి అజయ్ కుమార్, రాష్ట్ర సహ అధ్యక్షులు, జిహెచ్ఎం కిషోర్ కుమార్, జిహెచ్ఎం గణేష్, సంఘం శ్రేయోభిలాషులు, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి డీఎస్పీ నల్లపు లింగయ్య



**మద్దూర్ మేజర్ న్యూస్:** ఉమ్మడి మద్దూరు మండలంలోని నిడ్జింత వాగు పరిసరాల్లో వరద పరిస్థితులను డిఎస్పి నల్లపు లింగయ్య, కోస్గి సీఐ సైదులు పరిశీలించారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి మాట్లాడుతూ ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు చెరువులు, వాగులు, కుంటలు నిండి పొంగిపొర్లుతున్నందున మరియు రోడ్లపై నీటి ప్రవాహం కొనసాగుతున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా ప్రజలు వాగులు, చెరువులు దగ్గరికి వెళ్లకుండా, పిల్లలను నీటి ప్రాంతాల వద్ద ఆడనీయకుండా, కరెంటు స్తంభాలను ముట్టుకోరాదని, పాత ఇండ్లలో ఉండరాదని, సెల్ఫీ ఫోటోలు తీసుకోవడానికి, ఈత కొట్టడానికి వెళ్లరాదని తగు జాగ్రత్తలు పాటించాలని డీఎస్పీ తెలిపారు. ఎవరైనా వరద నీటిలో చిక్కుకున్నా, ప్రమాదకర పరిస్థితులు గమనించినా వెంటనే డయల్ 100 నంబర్ లేదా 24ః7 పోలీసు కంట్రోల్ రూమ్ నంబర్ 8712670399 కు సమాచారం ఇవ్వాలని డీఎస్పీ తెలిపారు. వరద ముప్పు ఉన్న ప్రాంతాల్లో అనవసరంగా వాహనాలు, పాదచారులు వెళ్లకుండా, అధికారుల సూచనలు పాటించాలని డీఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## భీమశంకర దేవాలయ ఆవరణలో బోరు ఏర్పాటు : రాజ్ కుమార్ రెడ్డి



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** దామరగిద్ద మండల పరిధిలోని బాపన్ పల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ భీమశంకర దేవాలయ ఆవరణలో సొంత ఖర్చులతో భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి నీటి బోరు ఏర్పాటుకు గ్రామస్థులు, ఫౌండేషన్ సభ్యులతో కలిసి భూమి పూజ చేసి బోరు నీటి పనులను ప్రారంభించారు. నూతన బోరునీటి పనులను చేపట్టగా, భారీగా నీరు వచ్చాయని ఆయన తెలిపారు. దీంతో గ్రామస్థులు, దేవాలయ నిర్వాహకులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ దేవాలయ నిర్మాణం అనంతరం దేవాలయానికి వచ్చే భక్తులు కాళ్లు కడుక్కునేందుకు నీరు లేక అవస్థలు పడుతున్నారని దేవాలయ నిర్వాహకులు తమ దృష్టికి తీసుకురాగా, దేవాలయ ఆవరణలో నూతన బోరును వేయించడం జరిగిందన్నారు. ఇప్పటికీ పలు దేవాలయాల్లో నీటి బోర్లను ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు. అనంతరం రాజ్ కుమార్ రెడ్డిని దేవాలయ నిర్వాహకులు శాలువాతో, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు, గ్రామస్థులు,దేవాలయ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ని కలిసిన లీడర్స్



**మద్దూర్ మేజర్ న్యూస్:** మాజీ ఎమ్మెల్సీ, మరియు మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజును మండల ముదిరాజ్ లీడర్స్ హైదరాబాద్‌లో తన నివాసంలో కలిసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కొడంగల్ నియోజకవర్గం నుండి ముదిరాజ్ సంఘం తాలూకా అధ్యక్షులు సీనియర్ న్యాయవాది నర్సింలు ముదిరాజ్, నారాయణపేట జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు వేణుగోపాల్ ముదిరాజ్, తాలూకా ముదిరాజ్ సంఘం కార్యదర్శి నెల్లి రాములు ముదిరాజ్, దుద్యాల మండలం ముదిరాజ్ సంఘం అధ్యక్షులు లగచర్ల అంజయ్య మద్దూరు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, వంచర్ల గోపాల్, కొడంగల్ తాలూకా బీసీ సంఘం అధ్యక్షులు మన్నె బస్వరాజ యాదవ్, కొత్తపల్లి మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కావాలి సాయిలు ముదిరాజ్, మద్దూరు మండల ముదిరాజ్ సంఘం నాయకుడు బుడ్డోళ్ల రవి ముదిరాజ్, కొత్తపల్లి మండలం అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు రాజు తదితరులు కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కాసాని జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ వెనకబడిన వర్గాలు అందరూ రాజకీయంగా ఆర్థికంగా ఎదగడానికి తనవంతుగా కృషి చేస్తానని ముదిరాజ్ బంధువులకు హామీ ఇచ్చారు.

## పాత పించను విధానం మళ్ళీపునరుద్ధరించాలి పిఆర్టియు




**ధరూర్ మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో పాత పెన్షన్ విధానమే పునరుద్ధాలించాలని పిఆర్టియు టీఎస్ ధరూర్ మండల శాఖ అధ్వర్యములో రవీంద్ర బాబు, ప్రధానోపాధ్యాయులు, జిల్లా అధ్యక్షులు తిమ్మా రెడ్డి చేతుల మీద ధర్నా పోస్టర్ ను విడుదల చేయడం జరిగింది. సెప్టెంబర్ 1న ఇందిరా పార్క్ నందు నిరసన చేపడుతామని తెలిపారు.

# ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి.

**- నూతన సాంకేతిక వ్యవస్థ పై అవగాహన కలిగి ఉండాలి,**
**- పోలీసులు న్యాయం చేస్తారనే నమ్మకం, కల్పించాలి**
**- రాబోయే గణేష్ ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేయాలి.**
**- జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్**



**మద్దూర్ మేజర్ న్యూస్:** పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులకు పోలీస్ అండగా ఉన్నారనే నమ్మకం, భరోసా కల్పిపిస్తూ వారి పట్ల అధికారులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా వ్యవహారించాలని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ సూచించారు. మంగళవారం రోజు వార్షిక తనిఖీల్లో భాగంగా జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ మద్దూర్ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ చేరుకున్న ఎస్పీ కి స్టేషన్ పోలీస్ అధికారులు పూల మొక్కలను అందజేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎస్పీ పోలీస్ స్టేషన్ పరిసరాలను, వివిధ కేసుల్లో సీజ్ చేసిన వాహనాలను పరిశీలించి కేసుల వివరాలను తెలుసుకొని పోలీస్ స్టేషన్ లోని రిసెప్షన్ సెంటర్ సందర్శించి రికార్డులను పరిశీలించారు. స్టేషన్ లోని పోలీస్ సిబ్బంది వివరాలు, పోలీసు శాఖ అందించిన కిట్ ఆర్టికల్స్ ను పరిశీలించి వాటిని జాగ్రత్తగా ఉంచుకోవాలని తెలిపారు. సిబంది నిర్వహిస్తున్న విధులు, పని తీరు, వారికీ ఏదైనా సమస్యలు ఉన్నాయా అని తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో ఎలాంటి నేరాలు అధికంగా జరుగుతున్నాయి, వాటిని ఏవిదంగా పరిష్కరించాలని సూచనలు చేశారు. రాబోయే గణేష్ ఉత్సవాల సందర్భంగా ముందస్తు భద్రత ఏర్పాట్లు చేసుకోవాలని, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులతో శాంతి సమావేశాలు నిర్వహించాలని తెలిపారు. అలాగే విలేజ్ పోలీస్ ఆఫీసర్స్ తమ గ్రామాలను ప్రతిరోజు విధిగా సందర్శించి. సమస్యలు తెలుసుకొని సమాచారని సేకరించాలని, గణేష్ విగ్రహాల సమాచారాన్ని సేకరించి, వారు ఆన్లైన్ పోలీస్ పోర్టల్ లో అనుమతి పొందే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం స్టేషన్ సంబంధించిన పలు రికార్డులను, పెండింగ్ కేసులు, కోర్టు కేసులు, ప్రస్తుతం దర్యాప్తులో వున్న కేసులకు సంబంధించి ఎస్పీ క్షుణ్ణంగా తనిఖీ చేసి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, 24ః7 నిరంతరం అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు పోలీస్ శాఖ అండగా ఉంటూ సత్వర న్యాయం చేస్తారనే నమ్మకాన్ని, భరోసా కలిగించడంతో పాటు, పోలీస్ వ్యవస్థ పట్ల ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించాలని అన్నారు. ప్రతి ఒక్కరు క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని, ప్రజల సమస్యలకు తక్షణ స్పందనతోపాటు, మర్యాదపూర్వకంగా వారి ఫిర్యాదులకు స్పందించవలసిన బాధ్యత అందరిపై ఉందని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో విజిబుల్ పోలీసింగ్, బిట్లు, పెట్రోలింగ్ పగడ్బందీగా నిర్వహిస్తూ నేరాల నియంత్రణకు కృషి చేయాలని, ప్రతి ఒక్కరు సాంకేతిక వ్యవస్థను సద్వినియోగం చేసుకొని, నూతన సాంకేతిక వ్యవస్థపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ప్రజలకు సామాజిక విషయాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఎస్పీ తెలిపారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ నల్లపు లింగయ్య, సీఐ సైదులు, ఎస్సై విజయ్ కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కూలిపోయిన ఇండ్లకు నష్టపరిహారం చెల్లించాలి

**- అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి**
**- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ శ్రీనివాసులు డిమాండ్**

**నాగర్ కర్నూల్ రూరల్ మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూల్ జిల్లా పరిధిలోని మరియు వివిధ గ్రామాల్లో అకాల వర్షాలకు కూలిపోయిన ఇండ్లకు వెంటనే నష్టపరిహారం చెల్లించి అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్ శ్రీనివాసులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈరోజు ఉదయం నాగర్‌కర్నూల్ మండలం బొంద ల పల్లి గ్రామంలో కూలిపోయిన ఇండ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాలలో ఇప్పటికీ మట్టి మిద్దెలు దర్శనమిస్తున్నాయని రాజకీయ నాయకులు మాత్రం ప్రతి ఒక్కరికి సొంత ఇండ్లు సాకారమే ప్రభుత్వ లక్ష్యమని చెబుతున్నా పల్లెల్లో మాత్రం ఇంకా గుడిసెలు మట్టి మిద్దెలు దర్శనమిస్తున్నాయని ఆయన అన్నారు.. దేశానికి స్వాతంత్రం వచ్చి 79 సంవత్సరాలు గడిచిపోతున్న ఇప్పటికీ పేదలకు సొంత ఇండ్లు లేకపోవడం పాలకుల యొక్క పరిపాలన నిదర్శనమని ఆయన అన్నారు. ఒకవైపు భారతదేశం వెలిగిపోతుందని ప్రపంచ ఆర్థిక వ్యవస్థ లో నాలుగో స్థానంలో ఉన్నామని గొప్పలు చెబుతున్న పేదల జీవితాలు మాత్రం మారడం లేదు అభివృద్ధి అంటే అద్దాల మేడలు నిన్నటి రోడ్లు కావని ఆయన అన్నారు.. ఇప్పటికైనా అధికారులు గ్రామీణ ప్రాంతాలలో అకాల వర్షాలకు కూలిపోయిన ఇండ్లను పరిశీలించి బాధితులకు నష్టపరిహారం అందించి వారికి ఇంది రమ్మ ఇండ్లు మంజూరు చేయాలని ఆయన సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పొదిల రామయ్య సిపిఎం మండల కమిటీ సభ్యులు సురేష్ నాయకులు మధు సుభాష్ కాశన్న సుల్తాన్ ఈశ్వరయ్య వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.





## సిపిఎస్ అంతమే పి ఆర్ టి యు టీయస్ లక్ష్యం

**- మహాధర్నా పోస్టర్ ఆవిష్కరణ**
**- జిల్లా ఉపాధ్యాయ జేఏసీ చైర్మన్ దొడ్ల సత్యనారాయణ రెడ్డి**



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** సిపిఎస్ అంతమే లక్ష్యంగా పి ఆర్‌టియుటీయస్ సంఘం పనిచేస్తుందని నాగర్‌కర్నూల్ జిల్లా ఉపాధ్యాయ జేఏసీ చైర్మన్ దొడ్ల సత్యనారాయణ రెడ్డి అన్నారు. మంగళవారం నాగర్ కర్నూల్ కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగ జేఏసీ అధ్యక్షులు భావండ్ల వెంకటేష్, ఉద్యోగ జేఏసీ జిల్లా సెక్రెటరీ జనరల్ పి రాజశేఖర్ రావు లు హాజరై మద్దతు తెలిపారు. ఉపాధ్యాయ, ఉద్యోగస్థులకు ఆశనిపాతంగా మారినటువంటిటువంటి కంట్రిబ్యూటరీ పెన్షన్స్ స్కీం ను సమూలంగా రూపుమాపడానికి తెలంగాణ రాష్ట్రంలోనే అతిపెద్ద ఉపాధ్యాయ సంఘమైన పిఆర్‌టియుటీఎస్ పూనుకుందని, దానిలో భాగంగానే రాష్ట్ర సంఘ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 01 న హైదరాబాదులోని ఇందిరా పార్కు వద్ద గల ధర్నా చౌక్ నందు తలపెట్టిన మహాధర్నా కు సంబంధించిన మహాధర్నా పోస్టర్‌ను నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో మంగళవారం ఆవిష్కరించారు. ఉద్యోగ, ఉపాధ్యాయ నాయకులు ఈ సందర్భంగా మాట్లాడుతూ సిపిఎస్ ను సంపూర్ణంగా అంతం చేసి ఓ పి ఎస్ ను తీసుకొచ్చే బాధ్యత పి ఆర్ టి యు సంఘం తీసుకుందని,ఈ మహాధర్నాన్ని విజయవంతం చేయడానికి అధిక సంఖ్యలో ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు హాజరై, ప్రతి సిపిఎస్ ఉపాధ్యాయుడు మహాదర్నాకు తరలిరావాలనిపిలుపునిచ్చారు మహాధర్నాను విజయవంతం చేయాలని తెలియజేయడం కోరారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియుటీఎస్ జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు దొడ్ల సత్యనారాయణ రెడ్డి, తుమ్మల సురేందర్ రెడ్డి, సంఘం నాయకులకులు సభావత్ బిచ్చ నాయక్, మాజీ జిల్లా అధ్యక్షులు బల్మూరు రామచంద్రరావు, 20 మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు, రాష్ట్ర, జిల్లా, మండల బాధ్యులు,సీనియర్ కార్యకర్తలు, సంఘ శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న పారితోషికాలు వెంటనే విడుదల చేయాలి



**ఐజ మేజర్ న్యూస్ :** పెండింగ్లో ఉన్న పారితోషికాలు వెంటనే విడుదల చేయాలంటూ ఆశా కార్యకర్తలు డిమాండ్ చేశారు. మంగళవారం రాష్ట్ర సిఐటియు పిలుపు మేరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు ఆశ కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ కార్యకర్తలు మాట్లాడుతూ పెండింగ్ పారితోషికాలు చెల్లించాలి అలాగే ఫిక్స్ వేతనం 18000, తదితర సమస్యలు పరిష్కరించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాత్రింబవళ్లు పనిచేస్తున్న మాలాంటి ఆశ కార్యకర్తల పారితోషికాలు నిలిపివేయడం చాలా బాధకరం అని అన్నారు. గతంలో చెల్లించిన విధంగానే ఇప్పుడు ఈ ప్రభుత్వం ప్రతి నెల 1వ తారీఖున పారితోషకాలు విడుదల చేయాలని, ఏఎన్ఎం చేసిన ఆశ కార్యకర్తలను 2వ ఏఎన్ఎం గా విధుల్లోకి తీసుకోవాలని అన్నారు. మా సమస్యల పరిష్కారం కోసం ఆగస్టు 25న రాష్ట్ర వ్యాప్తంగా అన్ని కలెక్టర్ ఆఫీసుల ముందు ధర్నాలు నిర్వహించి జిల్లా కలెక్టర్కు వినతిపత్రం ఇస్తామన్నారు. అలాగే సెప్టెంబర్ 1వ తేదీన చలో హైదరాబాద్ కార్యక్రమం ఉంటుంది అన్ని జిల్లాల్లో పనిచేస్తున్న ఆశ కార్యకర్త సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు. ధర్నా నిరసన కార్యక్రమం అనంతరం డాక్టర్ కిరణ్ కుమార్ కు వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పింఛన్ల పెంపు,కొత్త పింఛన్లు ఎప్పుడు ...?
### బిజెపి లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజీ



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** ప్రజలకు మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ రాష్ట్ర ప్రజలను మోసం చేసిందనీ నారాయణపేట జిల్లా బిజెపి లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజీ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీల్లో 6 గ్యారెంటీ ల్లో బాగంగా 2 వేల పించన్ 4 వేలకు పెంచుతామని కొత్త పింఛన్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చిందని తెలిపారు.అధికారంలోకి వచ్చి 20 నెలలు గడిచినా ఇంత వరకు పింఛన్ల పెంపు కొత్త పింఛన్లు ఉసు ఎత్తడం లేదని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందనీ అన్నారు.ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ కు స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు గుణపాఠం చెప్పాలని కోరారు.

### సిపిఐ మహాసభ పోస్టర్లను విడుదల చేసిన టీ.నర్సిములు



**మక్తల్ మేజర్ న్యూస్ :** పట్టణ కేంద్రంలోని నెహ్రూగంజ్ మార్కెట్ యార్డులో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నాలుగో మహాసభ పోస్టర్లను కమ్యూనిస్టు పార్టీ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి టి. నర్సిములు విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...దేశ సంపూర్ణ స్వాతంత్రం కోసం తీర్మానం చేసిన మొదటి రాజకీయ పార్టీ స్వాతంత్ర సాధన కై త్యాగాలతో కూడిన అనేక పోరాటాలు చేసింది భారత కమ్యూనిస్టు పార్టీ అని 1925 నాడు ఆవిర్భవించి నేటికి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఈ తరుణంలో భారత కమ్యూనిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర నాలుగవ మహాసభలను ఈనెల 20 నుండి 22 వరకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని కుత్బుల్లాపూర్ మండలం గాజుల రామారం మహారాజా గార్డెన్ ఫంక్షన్ హాల్ లో ఈ మహాసభలు నిర్వహించడం జరుగుతుంది.అని ఈ మహాసభలకు వెయ్యి మందికి పైగా ప్రతినిధులు హాజరవుతారన్నారు. ఈ కార్యక్రమంలో సరోజమ్మ కొండయ్య మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## చెరువుల వద్ద ప్రమాదకరంగా చర్యలు నివారించాలి



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** ప్రస్తుత సమయంలో మండల వ్యాప్తంగా భారీ వర్షాల కారణంగా పలు గ్రామాల్లోని చెరువులు, కుంటలు నిండిపోయి అలుగులు పారుతున్నాయి, ఈ టీవీనేపథ్యంలో వారం రోజులుగా చెరువు, కుంటల అలుగుల వద్ద ప్రజల తాకిడి ఎక్కువైంది, అలుగుల వద్ద యువతి,యువకులు తదితరులు నీటిలోకి దూరి చేపలు పట్టడం, స్నానాలు చేయడం వంటి ఇష్టమొచ్చిన చర్యలకు పాల్పడుతున్నారు, ఫలితంగా ప్రమాదకర పరిస్థితి నెలకొన్నాయని ఆందోళన వ్యక్త మవుతోంది, అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. అదేవిధంగా చెరువు అలుగుల వద్ద మత్స్యకారులు వలల ద్వారా వేటాడిన చేపలను ప్రజలకు అమ్మకాలు చేశారు. దాసు పల్లి తెలకపల్లి, కమ్మారెడ్డిపల్లి, అనంతసాగర్ గట్టు నెల్లికుదురు చెరువు అలుగులు, వా బిగుల వద్ద చేపల వేట కొనసాగుతుంది, సమంత అధికారులు తగిన భద్రతా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## మహా ధర్నా గోడపత్రికను ఆవిష్కరించిన యంఈఓ అనిల్ గౌడ్



**మక్తల్ మేజర్ న్యూస్ :** ఉద్యోగులకు శాపంగా మారిన సీపీఎస్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 1న తలపెట్టిన రాష్ట్రవ్యాప్త మహా ధర్నాకు సంబంధించిన గోడపత్రికను మంగళవారం మక్తల్ మండల కేంద్రంలో మండల విద్యాశాఖ అధికారి అనిల్ గౌడ్ ఈ గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ మహా ధర్నాను విజయవంతం చేయాలని పిఆర్టియు టీఎస్ పిలుపునిచ్చింది. సీపీఎస్ రద్దు అయ్యేంత వరకు తమ పోరాటం కొనసాగుతుందని ఈ సందర్భంగా వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు టీఎస్ మక్తల్ మండల అధ్యక్షులు గోపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బాబు, అసోసియేట్ అధ్యక్షులు ఆర్ కె అశోక్, రాష్ట్ర అసోసియేట్లు గాయత్రి రమేష్, బాల్ రాజు, సీనియర్ సభ్యులు చంద్రశేఖర్, మండల కార్యవర్గ సభ్యులు, ప్రాథమిక సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా ముత్యాలు వర్ధంతి..



**వెల్దండ మేజర్ న్యూస్ :** స్వాతంత్ర సమరయోధులు వెల్దండ గ్రామ తొలి సర్పంచ్ బిక్కుమాండ్ల. ముత్యాలు 52వ వర్ధంతి వేడుకలు మంగళవారం గ్రామపంచాయతీ. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా. ముత్యాలు. సమాధి. విగ్రహం వద్ద. పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి. ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు. రామకృష్ణ. నాయకులు. పంచాయతీ కార్యదర్శి గిరి. విజయేందర్ రెడ్డి. వెంకటయ్య గౌడ్. అంజన్ రెడ్డి. కృష్ణారెడ్డి. వజ్ర లింగం. ఆంజనేయులు. లింగం. యాదగిరి. శ్రీనివాసులు. కృష్ణ. రాజయ్య. దేవేందర్. కిష్టాలు. రషీద్. రాజు. శీను. హమీద్. వెంకటేష్. రమేష్. శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

### రోడ్డు మరమ్మతులు చేపట్టండి..
### బి.ఆర్.ఎస్ యూత్ మండల అధ్యక్షుడు. యాదగిరి



**వెల్దండ మేజర్ న్యూస్ :** ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు మండల కేంద్రంలోని రోడ్లు గుంతల మయంగా మారాయని వాటిని వెంటనే మరమ్మతులు చేపట్టాలని మంగళవారం బి.ఆర్.ఎస్ యూత్ మండల అధ్యక్షుడు. యాదగిరి అన్నారు. మండల కేంద్రానికి నిత్యం. తమ వివిధ అవసరాల నిమిత్తం ప్రజలు. వాహనదారులు. తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు వెంటనే సంబంధిత అధికారులు చొరవ చూపి. రోడ్డు మరమ్మతులు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

### అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలి
### సిపిఎం శాఖ కార్యదర్శిపి. శివశంకర్ డిమాండ్



**కోడేరు, మేజర్ న్యూస్:** జనుంపల్లి గ్రామంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సిపిఎం శాఖ కార్యదర్శి పి శివకుమార్ స్థానిక సమస్యల మీద సర్వే నిర్వహించడం జరిగింది . అన్ని రకాలుగా అర్హత ఉన్నన వారికి కూడా ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాలేదు. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఇండ్లు కూలిపోయే పరిస్థితి ఉన్నాయి . ఒక ఇంట్లో రెండు కుటుంబాలు నివసిస్తున్నారు. వర్షాలకు ఇల్లు కూలిపోతున్న భయంతో పక్కనే చిన్న గుడిసె వేసుకొని జీవిస్తున్నారు. కాబట్టి ప్రభుత్వం, అధికారులు గ్రామంలో మరోసారి వాస్తవ లబ్దిదారులను గుర్తించి వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు పి రామస్వామి, పి ధర్మేంద్ర, శ్రీనివాస్, మహేష్,బాలు, బాలమ్మ, పాల్గొన్నారు.

## నాగర్‌కర్నూల్‌లో ఘనంగా ఫోటోగ్రఫీ దినోత్సవం



**నాగర్‌కర్నూల్ రూరల్ మేజర్‌న్యూస్:** ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని నాగర్ కర్నూల్ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కొప్పుల రమేష్, జిల్లా అధ్యక్షులు రాజు, పట్టణ అధ్యక్షులు శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి యత్తివు శివ, కోశాధికారి సలాం, గంధం ప్రసాద్, సుధాకర్ రెడ్డి, రఘు, అజయ్, వీరేందర్, బూసిపాగ శ్రీనివాసులు, రంజిత్, నాగరాజు తదితరులు హాజరై వేడుకను శోభాయమానంగా మార్చారు.

## పురుగు మందు సేవించి వివాహిత మృతి

**పెద్దకొత్తపల్లి. మేజర్ న్యూస్:** వివాహిత ఏడుపుల గీత పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసి మృతి చెందిన సంఘటన మండలంలో కలకలం రేపింది. ముక్కుపచ్చలారని చిన్నారికి తల్లిని దూరం చేసింది. పెద్దకొత్తపల్లి ఎస్సై వి సతీష్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మరికల్ గ్రామానికి చెందిన గీత కుటుంబ కలహాల నేపథ్యంలో క్షణికావేశంలో 17 ఆగస్టు మధ్యాహ్నం గుర్తు తెలియని పురుగుల మందు సేవించింది. పరిస్థితి విషమించడంతో మొదట నాగర్‌కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అక్కడి నుండి మెరుగైన చికిత్స కోసం డాక్టర్ల సూచనతో హైదరాబాద్ ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు.అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం సాయంత్రం 5 గంటల సమయంలో మృతిచెందింది. ఈ ఘటనపై మృతురాలి తల్లి పిల్లి నీలమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. మృతురాలికి ఒక కూతురు ఉంది

## గవర్నర్ జిష్ణుదేవ్ వర్మచే గోల్డ్ మెడల్ అందుకుంటున్న ముంత రమేష్



**కొత్తకోట రూరల్ మేజర్ న్యూస్:** ఉస్మానియా యూనివర్సిటీ 84వ స్నాతకోత్సవం లో భాగంగా తెలుగు శాఖ సంప్రదాయ సాహిత్యం – పాఠ్యాంశాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకు గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చే గోల్డ్ మెడల్ అందుకుంటున్న కనిమెట్ట గ్రామానికి చెందిన ముంత రమేష్ ఈ కార్యక్రమంలో ఇస్రో చైర్మన్ నారాయణ్ , ఉస్మానియా యూనివర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ కుమార్ ఉన్నారు.

## గవర్నర్‌చే డాక్టరేట్ అందుకున్న చాకల్ పల్లి గ్రామవాసి వెంకటేశ్వర్ రెడ్డి




**గోపాలపేట మేజర్‌న్యూస్:** చాకల్ పల్లి గ్రామానికి చెందిన పోతుల వెంకటేశ్వర్ రెడ్డి హైదరాబాద్ ఉస్మానియా విశ్వవిద్యాలయం ఠాగూర్ ఆడిటోరియం లో మంగళవారం నిర్వహించిన 84 కన్వికేషన్ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ విష్ణు దేవ్ వర్మ ఇస్రో చైర్మన్ డాక్టర్ వి నారాయణ గౌరవ డాక్టరేట్ పొట్ట అందుకున్నట్లు తెలిపారు గ్రామానికి చెందిన పోతుల కృష్ణారెడ్డి లక్ష్మీదేవమ్మ దంపతులకు చెందిన వెంకటేష్ రెడ్డి గోపాల్పేట ప్రాంతంలో విద్యను అభ్యసించానని డాక్టర్ అందుకున్నందుకు తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం బీసీ ఆచార్య కుమార్ ప్రొఫెసర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం





**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలంలో ప్రపంచ ఫోటోగ్రఫీ 186వ దినోత్సవాన్ని మంగళవారం నాడు ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా మండల కేంద్రంలోని బస్టాండ్ దగ్గర కెమెరా సృష్టికర్త లూయిస్ డాగురె చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో పేషంట్లకు పండ్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నిఖిల్ యాదవ్, బురాన్, నరేష్, సురేష్, పరుశురాం, వెంకట్, మైబు, ఫోటోగ్రఫీ వీడియో గ్రాఫర్ సభ్యులు ఉన్నారు.

### వృద్ధాశ్రమంలో పండ్లు పంపిణీ చేసిన ఫోటో - వీడియో గ్రాఫర్లు



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్:** వనపర్తి జిల్లా కేంద్రంలో వనపర్తి పట్టణ ఫోటో %ఈ% వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ కమిటీ ఆధ్వర్యంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా వల్లభ్‌నగర్ వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్ల పంపిణీ వనపర్తి పట్టణ ఫోటో%ఈ% వీడియో గ్రాఫర్స్. ఈ కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్స్ %ఈ% వీడియో గ్రాఫర్స్ పాల్గొన్నారు.

### వరుసగా కురుస్తున్న వర్షాలకు కూలిన ఇల్లు



వనపర్తి రూరల్ మేజర్ న్యూస్ : మండల పరిధిలోని కడుకుంట్ల గ్రామంలో వరుసగా కురుస్తున్న వర్షాలకు ఈడిగి సత్యమ్మ కు చెందిన ఇల్లు సోమవారం రాత్రి కూలిపోయింది ఇంట్లో సత్యమ్మతో పాటు కొడుకు కోడలు నివాసం ఉంటున్నారు. ఎవరికి కూడా గాయాలు కాలేదు. ఎడతెగని వర్షాల వల్ల తమ ఇల్లు కూలిపోయిందని ప్రభుత్వం తమను ఆదుకోవాలని సత్యమ్మ కోరారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
### వర్షం వలన సమస్యలు ఉంటే అధికారులను సంప్రదించాలి

**కేటీదొడ్డి మేజర్ న్యూస్:** భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ హరికృష్ణ మండల ప్రజలకు సూచించారు. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఆయా గ్రామాల్లో రెవెన్యూ అధికారులు పర్యటించి ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. రానున్న రెండు రోజులు భారీ వర్షాలు కురుస్తున్నాయన్న వాతావరణ శాఖ సమాచారం మేరకు అప్రమత్తంగా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు.

# ఐజ లో గంజాయి ముఠా అరెస్టు



**ఐజ మేజర్ న్యూస్ :** గంజాయి రవాణ చేస్తూ విక్రయాలకు పాల్పడుతున్న ఓ ముఠాను జిల్లా పోలీసులు మంగళవారం అరెస్టు చేసినట్లు వెల్లడించారు. వారి నుంచి 1.65 కిలోల గంజాయి, 3 సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అరెస్ట్ వివరాలను గద్వాల డీఎస్పీ వై.మొగులయ్య మంగళవారం మీడియా సమావేశంలో వెల్లడించారు. మహారాష్ట్రలోని సోలాపూర్, నుంచి రైలు ద్వారా తీసుకువచ్చి గద్వాల జిల్లాలో విక్రయిస్తున్నారు. గద్వాల, అయిజ పట్టణం తదితర ప్రాంతాలు, వ్యసనపరులైన యువకులు సరఫరా చేస్తున్నారు. ఆరు గ్రాముల పొట్లాలుగా మార్చి ఒక్కో పొట్లం రూ.500 చొప్పున విక్రయిస్తున్నారు. పోలీసులకు పట్టుబడిన వారిలో షేరేలీ వీధికి చెందిన భాషా మియ్యా, అయిజకు చెందిన పూర్ణ అంబదాస్, చాకలి పరుశరాముడు గా గుర్తించారు. మహారాష్ట్రలో గంజాయిని కొనుగోలుచేసి గద్వాల జిల్లాలో వ్యసనపరులకు విక్రయాలకు పాల్పడుతున్నారు. గంజాయి విక్రయ ముఠా సమాచారం అందుకున్న గద్వాల టౌన్ ఎస్ఐ కల్యాణ్ కుమార్ పోలీస్ సిబ్బంది రంగంలో దిగారు. మంగళవారం ఉదయం గద్వాల రైల్వే స్టేషన్ బ్రిడ్జీ కిందా ముఠా సభ్యులను అరెస్ట్ చేసి 1.65 కిలోల గంజాయి, 3 సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. గంజాయి, మాదక ద్రవ్యాలను ఎక్కడైనా విక్రయించినా, వినియోగించినా స్థానిక పోలీసులకు తెలియజేయాలని డీఎస్పీ సూచించారు. కాగ నిందితులను పట్టుకోవడంలో సమర్థవంతంగా విధులు నిర్వర్తించిన గద్వాల టౌన్ ఎస్ కళ్యాణ్ కుమార్, కానిస్టేబుల్ చంద్రయ్య, వీరేష్, కిరణ్ లను గద్వాల డీఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో గద్వాల సీఐ టంగుటూరి శ్రీను , గద్వాల టౌన్ ఎస్ఐ కల్యాణ్ కుమార్, పట్టణ రెండవ ఎస్ఐ సతీష్ కుమార్ రెడ్డి, పట్టణ మూడవ ఎస్ఐలు జహంగీర్, తదితరులు పాల్గొన్నారు.

# హత్యాయత్నంలో గాయపడిన మహేష్‌ను పరామర్శించిన సరిత



**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** గద్వాల నియోజకవర్గ పరిధిలోని మల్దకల్ మండలం ఎల్కూర్ గ్రామంలో సోమవారం నాడు హత్యాయత్నం గురైన మహేష్ కర్నూలు లోని ప్రవేటు ఆసుపత్రి శాస్త్ర చికిత్స పొందుతూ ఆయనను జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత ఆసుపత్రిలో పరామర్శించి,మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సరిత సూచించారు. వీరి వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మధుసూదన్ బాబు, మాజీ జెడ్పిటిసి భాస్కర్, ఎల్కూర్ నర్సింహులు, ఎల్కూర్ తిమ్మప్ప, జమ్మిచేడు ఆనంద్,బిల్డర్ రామకృష్ణ,జంగం శేఖరయ్య, దడవాయి నర్సింహులు, విజయ్, జగన్నాథం, జానకి, ఏబేల్ తదితరులు ఉన్నారు.

# ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం



**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్ :** ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని బుధవారం ఫోటోగ్రాఫర్లు ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమానికి మండల తహసిల్దార్ ఎల్లన్న ముఖ్యఅతిథిగా హాజరై కెమెరా సృష్టికర్త లూయిస్ డాగురె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి జ్ఞాపకానికి రేపటికి పదిలంగా అందించేది ఫోటో అని తెలిపారు.అనంతరం సీనియర్ ఫోటోగ్రాఫర్ రఫిక్ ను శాలువాతో సత్కరించారు.అంతకుముందు తహసిల్దార్ ఎల్లన్న ను ఫోటోగ్రాఫర్లు శాలువా, పూలమాలలతో సత్కరించారు. మండల వీడియో ఫోటోగ్రాఫర్స్ నూతన కార్యవర్గం చిన్న చింతకుంట మండల వీడియో ఫోటోగ్రాఫర్స్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.జిల్లా కమిటీ ఆదేశాల మేరకు మండల కమిటీ అధ్యక్షులుగా పీటర్ (ఉంద్యాల) ఉపాధ్యక్షునిగా రఘు (సీసీ కుంట) ప్రధాన కార్యదర్శిగా డి సాగర్ (అమ్మాపూర్) కోశాధికారిగా శరత్ కుమార్ (సీసీ కుంట) కార్యదర్శిగా బాలును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.నూతన కార్య వర్గానికి సంబంధించిన జాబితాను జిల్లా కమిటీకి పంపియడం జరిగిందని ఫోటోగ్రాఫర్స్ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్స్ యాకోబ్, నజీర్, చిరంజీవి, ఖాదర్, సాగర్, ఇసాక్, వెంకటేష్, అంబాజీ వజ్రం, సతీష్ ,బాలు, మురళి, మధు ,రఫీక్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# బోనాలకు వంట సరుకులు పంపిణీ



**నవాబుపేట్ మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ చౌడమ్మ దేవత,శ్రీశ్రీశ్రీ పోచమ్మ దేవత అమ్మవార్ల బోనాల పండుగ సందర్భంగా జెకె ట్రస్ట్ ఆధ్వర్యంలో10రకాల వంట సరుకులను, 1800మంది మహిళలకు మంగళవారం జెకె ట్రస్ట్ చైర్మన్,మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,మాజీ మండల ఏఎంసి చైర్మన్ నరసింహా చారి పంపిణీ చేయడం జరిగింది.

# ఆశా వర్కర్లకు జూలై నెల పారితోషకాలు వెంటనే చెల్లించాలి

**- తెలంగాణ ఆశా వర్కర్ (సీఐటీయూ అనుబంధం) యూనియన్ జిల్లా కార్యదర్శి సునీత.**



**గద్వాల టౌన్ మేజర్ న్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న ఆశా వర్కర్లకు జూలై నెల పారితోషకాలు వెంటనే చెల్లించాలని తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్(సిఐటియు అనుబంధం) జిల్లా కార్యదర్శి సునీత డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం జిల్లా కేంద్రంలోని డీ.ఎం.హెచ్.వో దవఖాన ముందు ధర్నా నిర్వహించి వైద్యాధికారిని డాక్టర్. మాధుర్య కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో ఉన్న అధికారులు ఆశ వర్కర్ల పారితోషకాలను ప్రతినెల ముగింపులోపు చెల్లించేవారని అన్నారు. కానీ జూలై నెల ఆశ వర్కర్ల పారితోషం ఇంకా చెల్లించకపోవడం వల్ల ఆశా వర్కర్లు తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇచ్చే అతి తక్కువ వేతనాన్ని సైతం సక్రమంగా ఇవ్వకపోతే తమ కుటుంబాలను ఏ విధంగా పోషించుకోవాలని ప్రశ్నించారు. 2023 సెప్టెంబర్ లో ఆశ వర్కర్ల సమస్యలపై సమ్మె చేసిన సందర్భంగా నాటి అధికార యంత్రాంగం ఆశ వర్కర్లకు 18వేలు ఫిక్స్ వేతనం ఇస్తామని, 50లక్షలు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించి మట్టి ఖర్చులకు 50 వేలు ఇస్తామని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందిస్తామని, టార్గెట్ రద్దు చేసి ఆశ వర్కర్లపై అదనపు పని భారాలను తగ్గిస్తామని, అర్హులైన ఆశలకు ఏఎన్ఎం గా ప్రమోషన్లు కల్పిస్తామని తదితర అనేక హామీలు ఇచ్చారని అన్నారు. కానీ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు పరచకపోగా ఇచ్చే వేతనాన్ని సైతం సక్రమంగా ఇవ్వకుండా ఇబ్బందుల గురిచేస్తుందని విమర్శించారు. కావున తక్షణమే జూలై నెల వేతనాలు ఆశాల ఖాతాలో జమ చేసి, ప్రతి నెల ముగింపు లోపు ఆశ వర్కర్లకు అందజేయాలని గతంలో ఇచ్చిన హామీలను అన్నిటిని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ కార్యకర్తలు పద్మ సునీత లక్ష్మీబాయి నాగపురం ఇలా శ్రీదేవి జయలక్ష్మి సునీత రమాబాయి రేణుక తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## లూయిస్ డాగ్‌రేకి పూలమాల వేసి నివాళులర్పించిన జిల్లా ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ చైర్మన్ బండల వెంకట రాములు



**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా గద్వాల పట్టణంలోని ఫోటోగ్రఫీ కమిటీ హాల్లో కెమెరా సృష్టికర్త అయిన లూయిస్ డాగ్ రే కి పూలమాల వేసి నివాళులర్పించిన జిల్లా ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ చైర్మన్ బండల వెంకట రాములు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన చైర్మన్ బండల వెంకట రాములు జోగులాంబ గద్వాల పట్టణ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ కమీటి హాల్లో సీనియర్లకు సిద్ధప్ప, బషీర్, జగదీశ్వర్ రెడ్డి,శరనప్ప వెంకటేష్,కాశీనాథ్, నాగేష్ లను సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా బండల వెంకట రాములు మాట్లాడుతూ జ్ఞాపకాలను భద్రపరచడం ఫోటోలు చరిత్రను, సంస్కృతిని, ముఖ్యమైన సంఘటనలను భద్రపరచడానికి ఒక సాధనంగా పనిచేస్తాయి. మాటల్లో చెప్పలేని విషయాలను ఒకే ఒక ఫోటో ద్వారా వ్యక్తం చేయవచ్చు. ఫోటోగ్రఫీని ఒక కళా రూపంగా గుర్తించడానికి మరియు ఫోటోగ్రాఫర్లను వారి సృజనాత్మకతను పంచుకోవడానికి ఈ రోజు ప్రోత్సహిస్తుందని అన్నారు. ఫోటోగ్రఫీ యొక్క సాంకేతిక అంశాలు, దాని సామాజిక ప్రభావం, మరియు చిత్రాలను తీసేటప్పుడు పాటించాల్సిన నైతిక నియమాల గురించి అవగాహన కల్పించడానికి ఈ రోజు ఉపయోగపడుతుంది. ఈ కార్యక్రమంలో అంజి కిషోర్ కృష్ణంరాజు ,కృష్ణ రఘు, రాఖీ తదితరులు హాజరయ్యారు.

# పియు విద్యార్థిని విజయలక్ష్మికి పిహెచ్డి అవార్డు



**మహబూబ్‌నగర్ పియు మేజర్‌న్యూస్:** పాలమూరు యూనివర్సిటీలో రసాయన శాస్త్ర విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎన్ చంద్రకిరణ్ పర్యవేక్షణలో ఆక్వాయస్ ఫేస్ గ్రీన్ ట్రాన్స్ఫర్మేషన్స్ ఎంప్లాయింగ్ లూయిస్ బేస్ అడక్ట్స్ ఆఫ్‌డి మ్యాప్అస్ న్యూ గ్రీన్ రీజెంట్స్ అండ్ స్టీరియో స్పెసిఫిక్ సింతసిస్ ఆఫ్ మెడిసినల్లి యాక్టివ్ 1,8 నాప్తిరిడిన్ డెరివేటివ్స్ అంశంపై విజయలక్ష్మి తీసిస్ సమర్పించారు. డాక్టర్ శ్రీధర్ రెడ్డి, ఐఐసీటీ హైదరాబాద్ పర్యవేక్షణలో వైవా-వోస్ పూర్తి అయింది.విజయలక్ష్మి స్వస్థలము కోటకొండ, నారాయణపేట జిల్లా తల్లిదండ్రులు కౌసల్య-నవత్ రెడ్డి. పదవ తరగతి నారాయణపేటలో ఇంటర్మీడియట్ షాద్నగర్, డిగ్రీ ఆర్.బి.వీ. ఆర్.ఆర్ ఉమెన్స్ డిగ్రీ అండ్ పిజి కాలేజీలో పూర్తి చేశారు. పీజీ ఉస్మానియా కోటి ఉమెన్స్ లో పూర్తి చేశారు. 2017లో సెట్ అర్హతతో పాలమూరు యూనివర్సిటీలో పిహెచ్డి అడ్మిషన్ పొందారు. ఈమె చేసిన పరిశోధన పత్రాలు పలు జాతీయ అంతర్జాతీయ జర్నల్స్ లో ప్రచురితమయ్యాయి. ఈసందర్భంగా వీసీ ఆచార్య శ్రీనివాస్ మంగళవారం వివరాలు తెలియజేస్తూ పాలమూరు యూనివర్సిటీలో పరిశోధనలకు పెద్దపీట వేస్తున్నామని, పరిశోధనా ఫలితాలు గ్రామీణ ప్రజలకు అందాలని, పీహెచ్డీ డిగ్రీ కోసమే పరిశోధనలు కాకుండా సమాజ శ్రేయస్సు కోసం పరిశోధనలు ఉపయోగపడాలని, వాతావరణ అనుకూల రీజెంట్స్‌ను కనుక్కోవడం గొప్ప విషయమని అన్నారు. విజయలక్ష్మి మాట్లాడుతూ, పీహెచ్డీ పూర్తి కావడానికి సహకరించిన మా గైడ్ డా చంద్రకిరణ్ సార్‌కి, గురువులకు తల్లిదండ్రులకు, బ్రదర్స్‌కు, భర్త బాలరాజు గారికి ధన్యవాదములు తెలిపారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య పూస రమేష్ బాబు, బిఓఎస్ చైర్పర్సన్ డాక్టర్ నూర్జహాన్, పరీక్షల నియంత్రణ అధికారి డా ప్రవీణ, సంయుక్త సంచాలకులు డాక్టర్ ఎస్ విజయలక్ష్మి, అధ్యాపకులు డాక్టర్ సుదర్శన్ రెడ్డి,డాక్టర్ ప్రదీప్,డా శ్రీధర్ రెడ్డి, రామ్మోహన్, అయేషా హస్మి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దకొత్తపల్లి లో ఆశా వర్కర్ల డిమాండ్ల పరిష్కారం కోసం పిహెచ్‌సిలో ధర్నా

- **డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని డాక్టర్ కు అందజేత.**
- **ఫిక్స్ వేతనం అమలు చేయాలని ఆశా వర్కర్ల డిమాండ్**
- **ప్రభుత్వ నిర్లక్ష్యంపై ఆశా కార్యకర్తల ఆగ్రహం**
- **ఆశా వర్కర్లకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని నిలదీసిన సంఘాలు**
- **వేతనాలు, భద్రత, సౌకర్యాలు కల్పించాలని ధర్నా చేసిన ఆశా వర్కర్లు**



**పెద్దకొత్తపల్లి. మేజర్ న్యూస్:** మండలంలోని ఆశా వర్కర్లు తమ డిమాండ్ల పరిష్కారం కోసం మంగళవారం ధర్నాకు దిగారు. రాష్ట్ర ఆశా వర్కర్ యూనియన్ పిలుపు మేరకు మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద జిల్లా అధ్యక్షురాలు కళావతి ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. అనంతరం వారు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని పీహెచ్సీ డాక్టర్‌కు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం ప్రతి ఆశా వర్కర్‌కు నెలకు రూ.18,000 ఫిక్స్ వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత ఏడాది అక్టోబర్, సెప్టెంబర్‌లో జరిగిన సమ్మెలో ప్రభుత్వం ఇచ్చిన అంగీకారాలు ఇంకా అమలు కాలేదని విమర్శించారు. ప్రస్తుత పారితోషిక విధానాన్ని వెంటనే రద్దు చేసి ఫిక్స్ వేతనం అమలు చేయాలని కోరారు.ఆశా వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, పెండింగ్‌లో ఉన్న పారితోషకాలను వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. ప్రతి ఆశా వర్కర్‌కు ప్రసూతి సెలవులు, 50 లక్షల ఇన్సూరెన్స్ సదుపాయం, రిటైర్మెంట్ బెనిఫిట్స్‌గా రూ.5 లక్షలు కల్పించాలని కోరారు. అదేవిధంగా, ఆశా వర్కర్లపై పని భారం తగ్గించి, భారతదేశంలో ఎక్కడా లేని అదనపు పనులు చేయించవద్దని స్పష్టం చేశారు.డ్యూటీ సమయంలో రక్షణ కల్పిస్తూ వాహనం, సిబ్బందిని ఏర్పాటు చేయాలని కోరారు. 2021 జూలై నుండి డిసెంబర్ వరకు ఉన్న పీఆర్సీ ఏరియర్స్‌ను వెంటనే చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. జీఎన్ఎమ్ పూర్తి చేసిన ఆశా వర్కర్లకు నియామకాలలో వెయిటేజ్ ఇవ్వాలని కూడా డిమాండ్ చేశారు.ఈ ధర్నాలో మండలంలోని ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం



**ధరూర్ మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ సందర్భంగా మండల ఫోటో మరియు వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ధరూర్ మండల అధ్యక్షుడు ప్రవీణ్ గౌడ్ కమిటీ సభ్యులతో కలిసి కెమెరా సృష్టికర్త అయిన లూయిస్ డాగ్యురే చిత్రపటానికి పూజ కార్యక్రమం నిర్వహించి వారికి ఘన నివాళులర్పించారు. మండల అధ్యక్షుడు ప్రవీణ్ గౌడ్ మాట్లాడుతూ కరిగే కాలంలో చెదరని మధుర స్మృతులను ప్రతిబింబించి, చెదరని ముద్రగా అలనాటి జ్ఞాపకాలను పదిలంగా తనివితీరా వీక్షించుకునే తీపి గుర్తులను పది కాలాలపాటు గుర్తు చేసేది కేవలం ఫోటోగ్రఫీ మాత్రమే అని అన్నారు. చరిత్రకు సాక్షిగా, విజ్ఞాన వినోదం మరియు ఎన్నో రంగాలలో ఫోటోగ్రఫీని ఉపయోగిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఫోటో మరియు వీడియో గ్రాఫర్స్ మండల అధ్యక్షులు ప్రవీణ్ గౌడ్, ఉపాధ్యక్షులు వి. సుధాకర్ రెడ్డి, కోశాధికారి శ్యామ్, మండల కార్యదర్శి రమేష్, దేవేందర్, బస్వరాజు, రమేష్, వెంకటేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

## నేడు రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేద్దాం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గద్దెగూడెం నవీన్



**కోయిలకొండ మేజర్ న్యూస్:** ఆగస్టు 20 ఎమ్మెల్యే పర్టిక రెడ్డి పుట్టినరోజు సందర్భంగా మండల కేంద్రంలో రక్తదాన శిబిరం నిర్వహించడం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గద్దె గూడెం నవీన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రక్తదాన శిబిరంలో మండలంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ,కార్యకర్తలు , యువకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అదేవిధంగా ఎమ్మెల్యే పర్టిక రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు



**నవాబుపేట్ మేజర్ న్యూస్ :** మండల వ్యాప్తంగా గత 5రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు మండల వ్యాప్తంగా ఉన్న చెరువులు దాదాపు అలుగు పారటానికి సిద్ధంగా ఉన్నాయి,యన్మన్ గండ్ల,లోకిరేవు, రుద్రారం, సోమసముద్రం చెరువులు ఇప్పటికే నిండి అలుగులు పారుతున్నాయి.కాగా ముసురు వర్షంకు మట్టి ఇల్లు,మట్టి మిద్దెలు తడిసి ప్రమాదకరంగా మారాయి, గురుకుంట గ్రామంలో సోమవారం రాత్రి జంగయ్య మట్టి ఇల్లు కూలిపోయింది. కారూరు వాగులో గల చెక్ డ్యాం నీటి ప్రవాహానికి,ముసురు వానకు శిథిలమై నెర్రెలు బారింది.మండల ప్రభుత్వ యంత్రాంగం ప్రజలను అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు.

## యూరియా నిల్వలను తనిఖీ చేసిన ఎస్ఐ



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని యూరియా నిల్వలను ఎస్సై విక్రమ్ మంగళవారం తనిఖీ చేశారు.ఈ తనిఖీలో, ఎరువుల దుకాణాలు, విక్రయ కేంద్రాలను, గిడ్డంగులను పరిశీలించి, ఎంత యూరియా విక్రయించారు, ఎంత నిల్వ ఉంది అనే వివరాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఎరువుల కొరత ఏర్పడకుండా చూడాలని పేర్కొన్నారు.

## వర్షానికి కూలిన ఇల్లు



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** గత 5రోజుల నుండి కురుస్తున్న వర్షానికి మండల పరిధిలోని రుద్రారం గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన కుర్వ నరేష్ ఇల్లు మంగళవారం కూలిపోయింది. దీంతో కుర్వ నరేష్ నిరాశ్రయుడయ్యాడు. నిత్యవసర సరుకులు మొత్తం వర్షానికి తడిసి ముద్దయ్యాయని,ప్రభుత్వం తనను ఆదుకోవాలని ఆవేదన వ్యక్తం చేశారు.

## ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు సంపత్



**కోయిలకొండ మేజర్న్యూస్:** నారాయణపేట ఎమ్మెల్యే పర్ణిక రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సంపత్ కుమార్ తెలియజేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎమ్మెల్యే నారాయణపేట నియోజకవర్గంలో ఉన్న ప్రతిగ్రామాన్ని అభివృద్ధి రంగంలో ముందుకు తీసుకెళ్తుందని ఆయన తెలియజేశారు. అదేవిధంగా ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.

## ఘనంగా పోచమ్మ బోనాలు



**రేవల్లి మేజర్ న్యూస్ :** ప్రతి సంవత్సరం శ్రావణమాసం లో జరిగే పోచమ్మ బోనాలు మంగళవారం గౌరీదేవిపల్లి గ్రామంలో గ్రామ ప్రజలు ఘనంగా నిర్వహించడం జరిగింది. బోనాల సందర్బంగా గ్రామ ప్రజలు ప్రతి ఇంటి నుండి ఎంతో నిష్ఠ తో పూజ కార్యక్రమలు చేసి ఆడపడుచు లు వాటిని తీసుకొని అందరూ కలిసి ఊరేగింపు గా గ్రామ నాభి శిలా దాటి గ్రామ సమీపంలో పోచమ్మ గుడి వద్దకు తీసుకెళ్లి అమ్మ వారి మొక్కుబడి గా సమర్పించారు. ఈ బోనాలు వేడుకలు గ్రామస్తులు అంత కలిసి కుల మత బేధాలు లేకుండా ఎంతో కొలహం తో డప్పుల మధ్య ఆనందగా జరిపారు.

## ఊట్కూర్‌లో ఘనంగా ఫోటోగ్రఫీ దినోత్సవం తీపి జ్ఞాపకాల నిల్వ ఫోటో అశోక్ కుమార్ చౌదరి



**ఊట్కూర్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని శ్రీ వీరభద్రేశ్వర ఆలయం వద్ద మంగళవారం ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఫోటోగ్రఫీ ఆవిష్కర్త లూయిస్ డాగురే చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు అశోక్ కుమార్ చౌదరి మాట్లాడుతూ, ఫోటో ప్రతి మనిషి జీవితంలో తీపి జ్ఞాపకాలను నిలిపే సాధనం అని తెలిపారు. ఫోటోగ్రఫీకి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు ఉందని, అనేక ఫోటోగ్రాఫర్లు ప్రతిష్టాత్మక అవార్డులు సాధించారని గుర్తుచేశారు. కెమెరా వాడడంలో నైపుణ్యం, శ్రద్ధ అవసరమని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు బిజ్వార్ రాము, ప్రధాన కార్యదర్శి రఘు, కోశాధికారి శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పెచ్చులూడి నీరు కారుతున్న ఎంఆర్సి భవనం



**కోడేరు, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో గల ఎమ్మార్సీ భవనం రోజూ కురుస్తున్న భారీ వర్షాలకు పెచ్చులూడి నీరు కారుతున్నది. దీంతో ఎమ్మార్సీ భవనంలో పనిచేసే ఉద్యోగులు భయాందోళనలకు గురవుతున్నారు. రోజు కురుస్తున్న భారీ వర్షాలకు బాగా తడిసిపోయి నీరు గోడల వెంట ఇంకి చెత్తు పెచ్చులూడి నీరు కారుతున్నది. ఉన్నతాధికారులు చొరవ చూపి ఎంఆర్సి భవనానికి మరమ్మతులు చేయించాలని పలువురు కోరుతున్నారు.

## ఘనంగా రామ్ రెడ్డి పల్లి లో భక్తిశ్రద్ధలతో బోనాల పండుగ



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** తెలకపల్లిమండల పరిధిలోని రాం రెడ్డి పల్లి గ్రామంలో మంగళవారం సాయంత్రం ప్రజలు బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు, మహిళలు బోనాలు ఎత్తుకొని డప్పుల చ ప్పుల్లా మధ్య ఊరేగింపు నిర్వహించారు, అనంతరం పోచమ్మ ఆలయానికి చేరుకుని సంప్రదాయ బద్ధంగా అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులను తీర్చుకున్నారు, గ్రామ పెద్దలు కర్నాటి యాదవ రెడ్డి మామిడాల భగవాన్ రెడ్డి కడుకుంట్ల శ్రీధర్ రెడ్డి చింత కృష్ణయ్య యువకులు చిన్నారులు మహిళలు,తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆధార్ బేస్డ్ అటెండెన్స్ ఉపసంహరించుకోవాలి- టీఎన్జిఓ నాయకులు



**నాగర్ కర్నూల్ రూరల్ మెజర్ న్యూస్ :** ఆధార్ బేస్డ్ అటెండెన్స్ సిస్టమ్ ద్వారానే వేతనాలు చెల్లిస్తామని పత్రికల్లో రావడం తో వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగులందరు ఆందోళనలో ఉన్నట్లు తెలిపారు. ప్రభుత్వం ప్రత్యామ్నాయ మార్గాలను ఆలోచించకుండ వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగే విధంగా వ్యవహరించడం ఈ ప్రభుత్వానికి మంచిది కాదని, ప్రభుత్వం వెంటనే ఈ విధానాన్ని ఉపసంహరించుకోవాలి. మంగళవారం 19.8 25 టీఎన్జిఓ నాయకులు అదనపు జిల్లా కలెక్టర్ గారికి మరియు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ గారికి వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వ ఉద్యోగులపైన ఝులిపించే కొరడా దెబ్బ ఆధార్ బేస్డ్ అటెండెన్స్ నీ ఉపస%శీ%హరించుకోవాలి అని ఉద్యోగ సంఘులు ముక్త కంఠం తో ఘోషస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీఓ హెల్త్ ఎన్జీవో ఫోరం ప్రెసిడెంట్ ఆర్ శ్రీనివాసులు, టీఎన్జీఓ సెక్రటరీ సురేష్, టీఎన్జీఓ ట్రెజరర్ కేశవులు, టీఎన్జీఓ ఉద్యోగులు కళ్యాణ్ జి విజయకుమార్ కే విజయ్ కుమార్ శివకుమార్ నిరంజన్ దేవేందర్ శ్రీనివాసులు హనుమంతు లోకియా మహిళా ఉద్యోగులు వెంకటమ్మ శాంతమ్మ ప్రభావతి దాదాపు 100 మంది వైద్య ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఫోటోగ్రఫీ ఒక సృజనాత్మక కళ జిల్లా ఎస్పీ



**వనపర్తి క్రైమ్ మేజర్ న్యూస్ :** చరిత్రను సజీవంగా నిలిపే ప్రత్యక్ష సాక్ష్యం ఫోటో అని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. మంగళవారం ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పోలీసు కార్యాలయంలో ఫోటో జర్నలిస్ట్ లతో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ కేక్ కట్ చేసి ఫోటో జర్నలిస్టులకు శుభాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... కోటి అక్షరాలతో చెప్పలేని భావాన్ని,విషయాన్ని ఒక ఫోటో ద్వారా చెప్పవచ్చు అన్నారు.చరిత్రను నమోదు చేయడానికి మన సంస్కృతీ సంప్రదాయాలను ముందుతరాల వారికి తెలుపడానికి ఫోటోలు ఎంతగానో ఉపకరిస్తాయని వివరించారు. తరతరాల భావోద్వేగాలను,కథలను తెలియజేయడానికి ఫోటోగ్రఫీ ఒక శక్తి వంతమైన మాధ్యమమని చెప్పారు.గతకాలపు జ్ఞాపకాలను పదిలంగా అందించే ఫోటోలు తీపి గుర్తులుగా మిగిలి ఉంటాయని ఎస్పీ అన్నారు.ఫోటో జర్నలిజం నిజాన్ని కళ్లెదుట నిలిపే పదునైన ఆయుధం అని ఆయన అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో అన్ని పత్రికల ఫోటో జర్నలిస్టులు రాము, బాలరాజు, నవీన రమేష్, యూసుఫ్, యాదిరెడ్డి, లోకేష్, శ్రీకాంత్, మహేష్ సింగ్, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణగిరిలో వరలక్ష్మీ వ్రతం, కుంకుమార్చన లో పాల్గొన్న ఆర్యవైశ్య మహిళలు



**మక్తల్ మేజర్ న్యూస్ :** తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ మహిళా విభాగం పిలుపుమేరకు పేట జిల్లా ఆర్యవైశ్య మహిళా విభాగం అధ్యక్షురాలు కొత్త మీరాబాయి ఆధ్వర్యంలో అత్యంత పవిత్రమైన శ్రావణ మాసంలో నేడు స్వర్ణ గిరి వెంకటేశ్వర స్వామి దేవాలయంలో 33 జిల్లాల నుండి విచ్చేసిన తెలంగాణ ఆర్యవైశ్య మహిళ ఆడపడుచులందరికి సామూహిక కుంకుమార్చన, వడి బియ్యం, వరలక్ష్మీ వ్రతం పెద్ద సంఖ్యలో తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహిళ విభాగం అధ్యక్షురాలు డాక్టర్. ఉప్పల శారద మరియు వారి బృందం చే నిర్వహించడం జరిగింది, తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షురాలు డాక్టర్. ఉప్పల శారద 33 జిల్లాల నుండి విచ్చేసిన మహిళ విభాగం అధ్యక్షులకు నారాయణపేట జిల్లా ఆర్యవైశ్య మహిళా విభాగం అధ్యక్షురాలు కొత్త మీరాబాయికి దండ లాకెట్లు బహుకరించడం జరిగింది.అనంతరం పూజా కార్యక్రమానికి వచ్చిన 33 జిల్లా ల ఆర్యవైశ్య మహిళలకు తెలంగాణ రాష్ట్ర మహిళా విభాగం వారు చీరల కిట్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో నారాయణపేట జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు కొత్త మీరాబాయి, కార్యదర్శి మేఘమాల, కోశాధికారి ఆగ్లార్ రేఖ,మక్తల్ ఆర్య వైశ్య మహిళల సంఘము గౌరవ అధ్యక్షురాలు బోరిశెట్టి పద్మ, మహిళా సంఘం అధ్యక్షురాలు మనసాని సరళ, వద్యావట్ సుజాత, మేడిశెట్టి త్రివేణి, పాలుట్ల సుష్మ, కొత్త నిరోష , బిలకంటి జ్యోతి, ఓబుల్ శెట్టి అనిత, బిలకంటి లక్ష్మి, నారాయణ పేట ఆర్యవైశ్య మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## రైతు సేవా కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**దామరగి మేజర్‌న్యూస్:** ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాన్ని మంగళ వారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తనిఖీ చేశారు. కేంద్రంలో ఏఏ ఎరువులు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. స్టాక్ రిజిస్టర్ ను చెక్ చేసి ఇంత వరకు ఎన్ని బస్తాల యూరియా విక్రయించారని చూశారు. రోజూ వారీగా ఎంత యూరియా విక్రయించారో రిజిస్టర్‌లో తప్పనిసరిగా రాయాలని దుకాణ యజమానికి సూచించారు. గోదాంలో నిల్వ ఉంచిన 336 యూరియా బస్తాలను ఆమె పరిశీలించారు. పాస్ బుక్ లను చూసి రైతులకు యూరియా ఇవ్వాలన్నారు. జిల్లాలోయూరియా కొరత లేదని, అవసరమైనంత యూరియా అందుబాటులో ఉందని రైతులు ఆందోళన చెందవద్దని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. యూరియా పక్కదారి పట్టకుండా అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్ కు ఆమె ఆదేశించారు.

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన టిపిసిసి ఉపాధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ



**అచ్చంపేట, మేజర్‌న్యూస్:** అచ్చంపేట నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి పనులపై మంగళ వారం టీపీసీసీ ఉపాధ్యక్షులు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకం కలిశారు. నియోజకవర్గంలోని మన్నెవారిపల్లివద్ద హై లెవెల్ వంతెన నిర్మాణం కొరకు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. అచ్చంపేట పట్టణంలో బాలుర జూనియర్ కాలేజ్‌కి కొత్తభవనం నిర్మాణం కొరకు ముఖ్యమంత్రికి వినతి పత్రం అందజేశారు, అందుకు సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారని త్వరలోనే హైలెవెల్ బ్రిడ్జినిర్మాణం అనుమతులు మంజూరు మరియు జూనియర్ కాలేజ్ కొత్త భవన నిర్మాణం నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారని, ఈసందర్భంగా మరియు అచ్చంపేట నియోజకవర్గంలో ఉన్నటువంటి ముఖ్యమైన అభివృద్ధి పనులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి నివేదిక అందజేయడం జరిగిందని, త్వరలోనే అన్ని సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ తెలిపారు.

## జూరాల ప్రాజెక్టుకు అతి భారీగా వరద ప్రవాహం

- కృష్ణమ్మ ఉగ్రరూపం ఎగువ నుంచి 2 లక్షల 45 వేల క్యూసెక్కుల నీరు
- 38 క్రస్ట్ గేట్లు తెరిచి దిగువకు రెండు లక్షల 72 వేల క్యూసెక్కుల నీటి విడుదల

**ధరూర్ మేజర్ న్యూస్:** ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు కృష్ణమ్మ ఉగ్రరూపం దాల్చింది ఎగువనుంచి ఆల్మట్టి నారాయణపూర్ ప్రాజెక్టుల నుంచి వరద ప్రవాహము భారీగా వస్తున్నడంతో రాష్ట్రంలో కురుస్తున్న వర్షాలతో వాగులను వంకల నుంచి అతి భారీగా వరద ప్రవాహం వచ్చి ప్రాజెక్టులోకి చేరుతుంది. ప్రాజెక్టు అధికారులు అంతా కంటే ఎక్కువ మొత్తంలో దిగువన ఉన్న శ్రీశైలం ప్రాజెక్టుకు నీటిని విడుదల చేస్తున్నారు. ఎగువ నుంచి ఇన్ఫ్లో రెండు లక్షల 45 వేల క్యూసెక్కుల నీరు వస్తుండగా 38 స్పిల్ వే గేట్లు తెరిచి 2,47,380 క్యూసెక్కుల నీటిని దిగువన ఉన్న శ్రీశైలం ప్రాజెక్టుకు తరలిస్తున్నారు విద్యుత్ ఉత్పత్తి కోసం 24,383 క్యూసెక్కుల నీటిని ఉపయోగిస్తున్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 9,657 టిఎంసీలు కాగా ప్రస్తుత నీటిమట్టం 6,987 టీఎంసీల నీటిని నిరువ ఉన్నట్టు అధికారులు తెలిపారు.

## నేడు సీసీకుంట, కౌకుంట్ల మండలాలకు ఎమ్మెల్యే జిఎంఆర్ రాక

**చిన్నచింతకుంట, మేజర్‌న్యూస్:** దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జి మధుసూదన్‌రెడ్డి చిన్నచింతకుంట. కౌకుంట్ల. మండలాలలో హాజరు కానున్నట్లు చిన్నచింతకుంట కౌకుంట్ల మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పల్లమర్రి నరేందర్ రెడ్డి రాఘవేందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం ఉదయం 10:30 గంటలకు కౌకుంట్ల మండలము ముచ్చింతల గ్రామంలో జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొనడం జరుగుతుంది ఉదయం 11:30 కు చిన్నచింతకుంట మండల కేంద్రంలోని ఎమ్మెస్ గార్డెన్ లో ప్రభుత్వ పాఠశాలల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న టీచింగ్ లర్నింగ్ మెటీరియల్ మేళా కార్యక్రమంలో పాల్గొంటారని వారు ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి కార్యక్రమాలకు అధికారులు ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొనాలని వారు కోరారు.

## సమస్యలపై జిల్లా కలెక్టర్‌తో సమావేశమై, వినతి పత్రం సమర్పించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి





**గద్వాల ప్రతినిధి మేజర్‌న్యూస్:** జిల్లాలో మరియు గద్వాల నియోజకవర్గ పరిధిలోని నెలకొన్న సమస్యలపై మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ బాసు హనుమంతు నాయుడుతో కలిసి, గద్వాల జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్‌తో ప్రత్యేక సమావేశమై,వినతి పత్రం సమర్పించారు. ఈసందర్భంగా వినతిపత్రంలో సమర్పించిన అంశాలపై మాజీ మంత్రి మాట్లాడుతూ జోగులాంబ గద్వాల జిల్లాకు ఈ సంవత్సరం పంటకు సాగుకు సరిపడే విధంగా కాకుండా గత సంవత్సరం నివేదిక ఆధారంగా ప్రభుత్వం ఈ సంవత్సరం వానకాలంనకు 15 వేల మెట్రిక్ టన్నులు యూరియా కేటాయించింది. ఇప్పటి వరకు వివిధ సంస్థల ద్వారా రైతులు 14,500 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేసి వినియోగించుకున్నారు. కాని ఇంకా 10 వేల మెట్రిక్ టన్నుల యూరియా రైతులకు అత్యవసరం. యూరియా లేక రైతులు తల్లడిల్లుతున్నారు. ఈ జిల్లాకు(గద్వాల) రావలసిన యూరియా వాటా ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నట్లు సమాచారముంది. రైతులు ప్రతి రోజు వ్యవసాయ పనులు వదిలిపెట్టి యూరియా కొరకు పడిగాపులు కాస్తున్నారు. వెంటనే యూరియా రాకపోతే రైతులు నష్టపోయే ప్రమాదముంది. సమైక్య రాష్ట్రంలో చేపట్టిన జూరాల ప్రాజెక్టు నత్తనడక సాగిన సంగతి అందరికి తెలిసిందే. జూరాల ప్రాజెక్టు వద్ద గేట్ల ఇనుపతాళ్ళు తెగిపోవటంతో బి.ఆర్.యస్. పార్టీ పరిశీలించి ప్రభుత్వం దృష్టికి పత్రికల ద్వారా తెసుకెళ్ళి ఇనుప రూప్ లు,రబ్బర్ సీళ్ళు ఇతర సాంకేతిక సామాగ్రి గేట్లకు మార్చాలన్న, వాటిని అమర్చాలన్నా స్టాప్క్ గేటును జలాశయం గేట్ల వెనుక భాగంలో అడ్డుగా పెట్టి ముందు భాగంలో గేట్ల మరమ్మతులు చేయాలని కోరగా అందుకు భారీ నీటి పారుదల శాఖ మంత్రిఉత్తమ్ కుమార్‌రెడ్డ పరిశీలన చేసి ఇందుకు కావలసిన ప్రతిపాదనలు పంపాలని అధికారులను ఆదేశించినారు. అయితే అధికారులు వీటి మరమ్మతు కొరకు దాదాపు 4 కోట్ల రూపాయలు అవసరమని ప్రతిపాదనలు పంపించి రెండు నెలలు గడుస్తున్న ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేదు. ప్రసుత్తం జూరాల వరద 2 లక్షల క్యూసెక్కులు ఉంది.వరద 5.6 లక్షల క్యూసెక్కులు దాటితే అన్ని గేట్లను ఎత్తి నీటిని దిగువకు వదలవలసి ఉంటుంది.అట్టి సమయంలో గేట్లు మొరాయిస్తే పరివాహక ప్రాంతంలో వరద జలాలు వెనక్కుమళ్ళి గ్రామాలు ముంపునకు గురై తీవ్రమైన నష్టం జరిగే అవకాశం ఉంటుంది. వారం రోజుల క్రితం జరిగిన రాష్ట్రస్థాయి ప్రాజెక్టుల పరిస్థితిపై సమీక్ష సమావేశంలో జూరాల గేట్ల మరమ్మతు అంశం చర్చకు రాకపోవడం దారుణం. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి గేట్ల మరమ్మతుకు నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తున్నాము. రాష్ట్రంలోని అన్ని నదులు పొంగి పొర్లుతున్నా రాష్ట్ర ప్రభుత్వం నీళ్ళను ప్రాజెక్టులు, చెరువులు, కుంటలు నింపాలన్న ధ్యాస లేదు. గద్వాల నియోజక వర్గంలోని సంగాల రిజర్వాయర్ 0.6 టి.యం.సి. సామర్థ్యం కలదు. తాటికుంట రిజర్వాయర్ సామర్థ్యం 1.5 టి.యం.సి. కలదు. అయితే ఇంతవరకు తాటికుంట రిజర్వాయర్‌ను కేవలం 0.5 టి.యం.సి. నీటిని మాత్రమే నింపినారు. సంగాల రిజర్వాయరు ఇంతవరకు నీటిని నింపలేదు అని అన్నారు. నెట్టెంపాడు ప్రాజెక్టు పథకంలోని 99,100 ప్యాకేజిలను పూర్తి చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. గతంలో మా బిఆర్ఎస్ ప్రభుత్వం రైతు సంక్షేమమే ధ్యేయంగా పని చేసింది. భారతదేశంలోని పంజాబ్ రాష్ట్రంను వరి పంట సాగులో మించింది.దేశం తెలంగాణ వైపు చూసే విధంగా కెసిఆర్. ప్రభుత్వం పని చేసింది.కాని నేటి రాష్ట్ర ప్రభుత్వం రైతులను బజారున పడేసింది.కెసిఆర్. నాయకత్వంలో రైతు ఎలాంటి దిగులు లేకుండా రైతుబంధుతో,రైతు భీమాతో, 24 గంటల ఉచిత కరెంట్తో,ధాన్యం కొనుగోలుతో,ఎరువుల లభ్యతతో రాజుగా బ్రతికినాడు.కాని నేటి ప్రభుత్వం అన్ని విషయాలలో రైతులకు భరోసా కల్పించటంలో, ఆదుకోవటంలో విఫలమైంది అని మండిపడ్డారు. పై విషయాలలో ప్రభుత్వంతో మాట్లాడి యూరియా కొరత లేకుండా,జూరాల గేట్ల మరమ్మత్తు,సంగాల రిజర్వాయర్ ను నీటితో నింపి తాటికుంట రిజర్వాయర్ సామర్థ్యం మేరకు నీటిని నింపి,నెట్టెంపాడు పథకంలోని 99,100 ప్యాకెజిలను చేపట్టకపోతే బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యములో రైతుల పక్షాన పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాగర్ దొడ్డి వెంకట రాములు,చక్రధర్ రావు,పటేల్ విష్ణువర్ధన్ రెడ్డి,మోనేష్,పటేల్ జనార్దన్ రెడ్డి,గంజిపేట రాజు, వెంకటేష్ నాయుడు,వెంకటేశ్వర రెడ్డి,కురవ పల్లయ్య,డి.శేఖర్ నాయుడు, రాయపురం వీరేష్, జాంపల్లి భరత్ సింహారెడ్డి, ఎండీ.మాజ్, రజిని బాబు, గొనుపాడు రాము, చాకలి శ్రీనివాసులు, నరసింహులు మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జేపల్లిలో ఘనంగా రేణుక ఎల్లమ్మ బోనాల వేడుకలు



**చారకొండ, మేజర్‌న్యూస్:** మండలంలోని జేపల్లి గ్రామంలో రేణుక ఎల్లమ్మ అమ్మవారి బోనాలు ఘనంగా నిర్వహించారు. గ్రామ ప్రజలందరు గ్రామ దేవతల దేవాలయాలను అందంగా అలంకరించి దర్శించు కొని ప్రత్యేక పూజలు ని ర్వహించారు. గ్రామంలో మహిళలందరూ ఉపవాసం ఉండి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా సాయంత్రం మహిళలు, ఆడపడుచులు గ్రామ వీధుల్లో బోనాలు ఎత్తు కొని ఊరే గింపుగా బయలుదేరి డప్పు చప్పులతో నృత్యాలు చేస్తూ దీప, దూపనై వేద్యాలు సమర్పించి, కోరిన కోర్కెలు తీర్చాలని అమ్మ వారికి మొక్కులు సమర్పించుకున్నారు. ఈ వేడుకల్లో భక్తులు, గ్రామప్రజలు, పలువురు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని రేణుక ఎల్లమ్మ అమ్మవారికి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. మాజీ సర్పంచ్ రవీందర్ రెడ్డి గ్రామపెద్దలు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

## మహిళలు స్వయంకృషితో ఎదగాలి : ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి



**కోయిలకొండ మేజర్‌న్యూస్:** మహిళలు స్వయంకృషితో ఎదిగినప్పుడే ధైర్యంగా ఉంటారని ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో ఉన్న ఐకెపి కార్యాలయంలో యూనిఫామ్స్, రెడీమేడ్ దుస్తుల తయారీ, కుట్టు మిషన్ లా శిక్షణ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కాలప్ప, ఐకెపి ఏపిఎం మనజ, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విద్యాసాగర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల యువత అధ్యక్షులు విక్రమ్ తేజ్ గౌడ్, మాజీ ఎంపిటిసి యాదవ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సత్యపాల్ రెడ్డి గద్దె గూడెం నవీన్, పి శేఖర్, రవి నాయక్, రామస్వామి, వేములు బాలు గౌడ్, మనోజ్ కుమార్, ఐకెపి సీసీలు మల్లేష్, కేశవులు ,బద్రు నాయక్, నరేష్ అకౌంటెంట్ కవిత తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా :
హన్వాడ, భూత్పూర్, కౌకుంట్ల, మిడ్జిల్, జడ్చర్ల
వనపర్తి జిల్లా : వనపర్తి, రూరల్, కొత్తకోట, అమరచింత, పాన్‌గల్, ఖిల్లఘణపురం,
నాగర్‌కర్నూల్ జిల్లా : బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, తాడూరు, తిమ్మాజిపేట, అమ్రాబాద్

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757